


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 128 చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 18-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## పేరుకేమో పరామర్శ...
# చేసింది అరాచకం

### రైతు పరామర్శ ర్యాలీనా.. విధ్వంస ర్యాలీనా

రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీయాలనే జగన్ కుట్రలుపొదిలి ఘటనపై మంత్రి పార్థసారథి ధ్వజం

శాంతిభద్రతలకు విఘాతం కలిగించి ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయాలని వైకాపా అధినేత జగన్ చూస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు.

పొదిలిలో ఇటీవల మహిళలు, పోలీసులపై వైకాపా కార్యకర్తల రాళ్ల దాడిపై జగన్ చేసిన పోస్టుల్ని చూస్తే ఇందులో కచ్చితంగా కుట్ర కోణం ఉందని తెలుస్తోందన్నారు.



అమరావతి: శాంతిభద్రతలకు విఘాతం కలిగించి ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయాలని వైకాపా అధినేత జగన్ చూస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. పొదిలిలో ఇటీవల మహిళలు, పోలీసులపై వైకాపా కార్యకర్తల మిగతా 2లో

### 'జనగణన' నోటిఫికేషన్.. గెజిట్ విడుదల చేయనున్న కేంద్ర ప్రభుత్వం



2011 తర్వాత దేశంలో జనాభా లెక్కలు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న విషయం తెలిసిందే

ఈ క్రమంలోనే ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నట్టు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తెలిపారు..

2011 తర్వాత దేశంలో జనాభా లెక్కలు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్‌ను సోమవారం జారీ చేయనున్నట్టు మిగతా 2లో

## 'జగన్ అంటే నమ్మకం..
# చంద్రబాబు అంటే మోసం'

### అక్రమాల్లో చంద్రబాబు పీహెచ్‌డీ

చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామని అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ అన్నారు.

కూటమి ప్రభుత్వ ఏడాది వైఫల్యాలు, మోసాలపై 'వెన్నుపోటు' పుస్తకాన్ని వైఎస్సార్‌సీపీ నేతలు ఆవిష్కరించారు.

కన్న బాబురాజు, కంబాల జోగులు, అదీప్ రాజు, పెట్ల ఉమాశంకర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



విశాఖపట్నం: చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామని అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ అన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది వైఫల్యాలు, మోసాలపై మిగతా 2లో

## కాంగ్రెస్‌వి బూటకపు మాటలు



- కులగణన ఏదో గొప్పగా చేశామని ఇది దేశానికి రోల్ మోడల్ అని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని తెలిపారు.
- కాంగ్రెస్ వాళ్ళు ఎన్నికల్లో చెప్పిందేమిటి ?చేసిందేమిటి అని ఆయన ప్రశ్నించారు.
- కులగణన తప్పుల తడకగా చేశారని .. అరవై శాతం జనాభా ఉన్న బీసీలకు మూడేనా మంత్రి పదవులు అని నిలదీశారు.

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. కులగణన ఏదో గొప్పగా చేశామని ఇది దేశానికి రోల్ మోడల్ అని మిగతా 2లో

## ప్రభుత్వ బడుల్లో
# టెక్ కోర్సులు

### ఆరు సంస్థలతో సర్కారు అవగాహన ఒప్పందాలు

### సీఎం రేవంత్ సమక్షంలో ఎంవోయూలు

### ఏఐ, కంప్యూటేషనల్ థింకింగ్, కోడింగ్‌తోపాటు జేఈఈ, నీట్ శిక్షణ

బాలికల అక్షరాస్యత పెంపునకూ కృషి

సర్కార్ బడుల్లో ఆధునిక విద్యాబోధనకు ఆరు ప్రముఖ ఎన్‌జీవోలతో తెలంగాణ సర్కార్ ఒప్పందం

సర్కార్ బడుల్లో అత్యాధునిక సాంకేతిక బోధనే లక్ష్యం

సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఎన్జీవోలతో విద్యాశాఖ ఎంవోయూలు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ విద్యాశాఖ నిన్న ఆరు ప్రముఖ స్వచ్ఛంద సంస్థలతో ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకుంది.

జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు, ఎన్జీఓ ప్రతినిధులతో ఎంఓయూ పత్రాలపై సంతకాలు చేశారు.

నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్ స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే ఆధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్ దార్ నిర్వహిస్తున్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ ఆధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ వంటి సంస్థలు ఎంఓయూ కుదుర్చుకున్న ఎన్జీవోల జాబితాలో ఉన్నాయి.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో విద్యాశాఖ అధికారులు ఎంవోయూలు కుదుర్చుకున్నారు.

ఎక్‌స్టెప్ ఫౌండేషన్ 540 పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై పని చేస్తుంది.

33 జిల్లాల పరిధిలో 5వేలకుపైగా పైగా ప్రాథమిక పాఠశాలలకు దీన్ని విస్తరిస్తుంది.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ విద్యాశాఖ నిన్న ఆరు ప్రముఖ స్వచ్ఛంద సంస్థలతో ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకుంది. మిగతా 2లో



### బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి
## హైకోర్టులో చుక్కెదురు



- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు అయింది.
- కౌశిక్ రెడ్డి హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది సుబేదారి పీఎస్‌లో తనపై నమోదైన కేసు కొట్టేయాలంటూ కౌశిక్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.
- గతంలో క్వారీ యజమాని మనోజ్‌ను కౌశిక్‌రెడ్డి బెదిరించారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు అయింది. కౌశిక్ రెడ్డి హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను మిగతా 2లో

## ట్రంప్‌ను చంపాలని ఇరాన్ చూస్తోంది


ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంతో పశ్చిమాసియా మళ్లీ రగులుతోంది. దాడులు విరమించాలని అంతర్జాతీయ సమాజం కోరుతున్నా రెండు దేశాలు పట్టువిడవట్లేదు.



ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంతో పశ్చిమాసియా మళ్లీ రగులుతోంది. దాడులు విరమించాలని అంతర్జాతీయ సమాజం కోరుతున్నా రెండు దేశాలు పట్టువిడవట్లేదు. అటు కాల్పుల మిగతా 2లో

## ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధాన్ని ఆపేస్తా..

ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య యుద్ధం తీవ్ర రూపం దాల్చుతున్న నేపథ్యంలో ఆ రెండు దేశాలూ ఓ ఒప్పందానికి రావాల్సిన అవసరముందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు.



వాషింగ్టన్: ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య యుద్ధం తీవ్ర రూపం దాల్చుతున్న నేపథ్యంలో ఆ రెండు దేశాలూ ఓ ఒప్పందానికి రావాల్సిన అవసరముందని అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## ఇరాన్ దాడులతో దద్దరిల్లిన ఇజ్రాయెల్.. సైరన్ల మోత

ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య ఘర్షణ వాతావరణం తారాస్థాయికి చేరింది.



టెహ్రాన్: ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య ఘర్షణ వాతావరణం తారాస్థాయికి చేరింది. ఇరానియన్ క్షిపణుల దాడితో ఇజ్రాయెల్ దద్దరిల్లిపోయింది. 'ఇరాన్ క్షిపణులు నిరంతరం దాడి చేస్తున్నాయి.. మిగతా 2లో

## 'పథకాలపై ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారు'



- ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై వైసీపీ నేత, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ విమర్శలు గుప్పించారు.
- ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో విఫలమైందని బుగ్గన విమర్శించారు. మిగతా 2లో

## ఆనాడు ఆదిలాబాద్ జిల్లాలో
# ఆ కార్యక్రమం ప్రారంభించా'

### విశాఖ ఆర్కే బీచ్‌లో సీఎం చంద్రబాబు

### యోగా దినోత్సవానికి 5 లక్షల మంది హాజరవుతారు.

ఏపీ సీఎం చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సరిగ్గా 25 సంవత్సరాల క్రితం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు అనే ఒక మారుమూల ప్రాంతంలో వెలుగు అనే ఒక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.

గ్రామీణ ప్రాంత మహిళల భాగస్వామ్యంతో గ్రామాల ఆర్థికాభివృద్ధిని సాధించడమే ఆనాటి ప్రాజెక్టు లక్ష్యం

అది కాలక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ గా రూపాంతరం చెందిందని సీఎం పేర్కొన్నారు.

ఈ క్రమంలో అప్పటి నుంచి లక్షలాది గ్రామీణ మహిళల జీవితాలలో, వేలాది గ్రామాల్లో నిరంతరం అభివృద్ధి వెలుగులు నింపుతూ గ్రామీణ పేదరిక నిర్మూలనకు సెర్ప్ నిరంతరం కృషి చేస్తోంది అన్నారు.

విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో యోగా డే ఏర్పాట్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు.

తొలుత బీచ్ రోడ్డులో కాళీ మాత గుడి వద్దకు ఆయన చేరుకున్నారు.

అక్కడ నుంచి పార్కు హెూటల్ వరకూ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లు పరిశీలించారు.

ఏపీ సీఎం చంద్రబాబు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో సరిగ్గా 25 సంవత్సరాల క్రితం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు అనే ఒక మారుమూల ప్రాంతంలో వెలుగు అనే ఒక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. మిగతా 2లో



## జగన్‌కు దిక్కుతోచకే విమర్శలు



- తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికీ రూ.13 వేలు అందిస్తే జగన్‌రెడ్డికి దిక్కుతోచట్లేదని, ఇష్టానుసారం మాట్లాడుతున్నాడని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.
- మచిలీపట్నంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కుటుంబంలో ఒక్క విద్యార్థికే జగన్ సాయం చేశారని, కూటమి ప్రభుత్వం మాత్రం పిల్లలందరికీ అమలు చేస్తోందన్నారు. మిగతా 2లో

## ట్రంప్‌ను చంపాలని ఇరాన్ చూస్తోంది

విరమణ ఒప్పందంపై చర్చలకూ నిరాకరిస్తున్నాయి. ఈ పరిణామాలపై తాజాగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందిస్తూ సంచలన ఆరోపణలు చేశారు. ఇరాన్ కు అమెరికా అధ్యక్షుడే ప్రధాన శత్రువని ఆరోపించారు. ఆయనను చంపాలని టెహ్రాన్ కోరుకుంటోందని అన్నారు.''ఇరాన్‌కు ట్రంపే నంబర్‌వన్ శత్రువు. అమెరికా అధ్యక్షుడు సమస్యను పరిష్కరించగల సమర్థ నాయకుడు. బలహీనమైన రీతిలో బేరసారాలు చేయడానికి ఆయన ఎప్పుడూ ఇష్టపడరు. ప్రత్యర్థికి లొంగిపోరు. గతంలోనూ ఆయన ఓ నకిలీ ఒప్పందాన్ని (ఇరాన్‌తో అమెరికా అణుఒప్పందాన్ని ఉద్దేశిస్తూ) పక్కనబెట్టి.. ఖాసిమ్ సులేమానీని మట్టుబెట్టారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధం ఉండకూడదు. అంటే వారు యురేనియంను శుద్ధి చేయకూడదు. అందుకోసం ట్రంప్ కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు ప్రధాన శత్రువుగా మారారు. అందుకే ఆయనను చంపాలని టెహ్రాన్ చూస్తోంది'' అని నెతన్యాహు ఆరోపించారు.ఇరాన్ ప్రపంచ దేశాలన్నింటికీ పెనుముప్పుగా మారుతోందని ఇజ్రాయెల్ ప్రధాని దుయ్యబట్టారు.

## ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధాన్ని ఆపేస్తా..

డొనాల్డ్ ట్రంప్ అన్నారు.ఆ దిశగా తాను ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. తన మధ్యవర్తిత్వంలో ఎన్నో దేశాల మధ్య శాంతి నెలకొందని చెప్పిన ఆయన.. ఆ క్రెడిట్ మాత్రం తానెప్పుడూ తీసుకోలేదని అన్నారు. ఈ మేరకు తన సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. కేవలం తన వల్లనే నెల రోజుల క్రితం భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని మరోసారి గొప్పలు చెప్పుకొన్నారు. అయితే, ట్రంప్ వ్యాఖ్యలను భారత్ కొట్టిపారేసిన సంగతి తెలిసిందే.ప్రతి వివాదం తన వల్లే పరిష్కారమైందంటూ ప్రగల్భాలు పలికే ట్రంప్.. తాజాగా ఇజ్రాయెల్-ఇరాన్‌ల ఉద్రిక్తతలు తగ్గితే దాన్ని తన ఖాతాలోనే వేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం ఆత్మరక్షణకోసమే ఇజ్రాయెల్‌పై దాడులు చేశామని, ఆ దేశం సైనిక చర్యను నిలిపివేస్తే.. తాము కూడా ప్రతిదాడులు ఆపేస్తామని ఇరాన్ ప్రకటించిన కొద్ది సేపటికే.. ట్రంప్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. అంతకు కొద్దిసేపటి ముందే ఇరాన్ హెచ్చరిస్తూ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు.

## ఇరాన్ దాడులతో దద్దరిల్లిన ఇజ్రాయెల్.. సైరన్ల మోత

జెరూసలేంలో హెచ్చరిక సైరన్లు ఏకధాటిగా వినిపించాయని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. దీనికి సంబంధించిన పలు వీడియోలు సోషల్ మీడియాలో కనిపించాయి.ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్, జెరూసలేంలలో ఆకాశంలో లెక్కకుమించిన క్షిపణులు కనిపించాయి. వాటిలో కొన్నింటిని ఇజ్రాయెల్ వైమానిక రక్షణ వ్యవస్థ అడ్డుకున్నట్లు వీడియోలలో కనిపిస్తోంది. స్థానిక మీడియా నివేదికల ప్రకారం ఇజ్రాయెల్.. ఇరాన్‌పై ప్రతీకార వైమానిక దాడులను ప్రారంభించింది. నైరుతి ప్రాంతంలో వైమానిక రక్షణ వ్యవస్థలను యాక్టివ్ చేసింది. ఇరానియన్ క్షిపణులు ఇజ్రాయెల్‌లోని పలు ప్రదేశాలను తాకాయని సైన్యం తెలిపింది. ఇరాన్ దాడుల తర్వాత హైఫా నగరంలో భారీ అగ్నిప్రమాదం సంభవించిందని ఆర్‌టీ ఇంటర్నేషనల్ పోస్ట్ చేసింది. ఈ దాడుల్లో నలుగురు గాయపడ్డారని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు.

## కాంగ్రెస్‌వి బూటకపు మాటలు

కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ వాళ్ళు ఎన్నికల్లో చెప్పిందేమిటి ?చేసిందేమిటి అని ఆయన ప్రశ్నించారు. కులగణన తప్పుల తడకగా చేశారని .. అరవై శాతం జనాభా ఉన్న బీసీలకు మూడేనా మంత్రి పదవులు అని నిలదీశారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి మంత్రివర్గ కూర్పులో ఎందుకు పాటించలేదని ప్రశ్నించారు. బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత ఏదీ ? కీలక శాఖలు బీసీల దగ్గర ఎందుకు లేవు? ఏడాదికి రూ.20వేల కోట్లు బీసీ లకు బడ్జెట్ లో పెడతామని చెప్పి ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఏ మొహం పెట్టుకుని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు అడుగుతుందని మండిపడ్డారు. పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇవ్వడం ఏమిటి ? 42 శాతం సీట్లు బీసీలు ఎలాగైనా గెలుస్తారు.. మీరు ఇచ్చేది ఏమిటి అని నిలదీశారు.కేంద్రానికి బీసీ బిల్లును పంపించి చేతులు దులుపుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసినపుడు బీసీ బిల్లు చట్టబద్ధత గురించి ఎందుకు చర్చించ లేదని ప్రశ్నించారు. ఎట్టి పరిస్థితుల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీలోని అన్ని కులాలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు. ఇంకా ఎన్నాళ్లు బీసీలను మోసం చేస్తారని మండిపడ్డారు. ఏదో రైతుబంధు డబ్బులు ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టెక్కాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే వచ్చే ఎన్నికల దాకా ఏ హామీలను పట్టించుకోరని తెలిపారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు

హైకోర్టు కొట్టివేసింది సుబేదారీ పీఎస్‌లో తనపై నమోదైన కేసు కొట్టేయాలంటూ కౌశిక్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతంలో క్వారీ యజమాని మనోజ్‌ను కౌశిక్‌రెడ్డి బెదిరించారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. కమలాపురం మండలం వంగపల్లిలో క్వారీ మనోజ్ నిర్వహిస్తున్నారు. మనోజ్ భార్య ఉమాదేవి ఫిర్యాదు మేరకు కౌశిక్ రెడ్డిపై సుబేదారీ పీఎస్‌లో కేసు నమోదు అయింది.రూ.50 లక్షలు ఇవ్వాలంటూ కౌశిక్ రెడ్డి బెదిరించారని ఆమె పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే తనపై నమోదైనే కేసును కొట్టి వేయాలని ఏప్రిల్ నెలలో కౌశిక్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలోనే ఇవాళ విచారణ జరిపిన హైకోర్టు తన పిటిషన్‌ను కొట్టివేసింది. కాగా, ఇదే కేసులో కౌశిక్ రెడ్డి అరెస్ట్‌పై గతంలో హైకోర్టు స్టే ఇచ్చింది. దర్యాప్తునకు సహకరించాలని ధర్మాసనం ఆదేశాలిచ్చింది. రాజకీయ కక్షల కారణంగానే ఈ కేసు నమోదు చేశారని కౌశిక్ రెడ్డి తరఫు న్యాయవాది నాడు కోర్టులో వాదనలు వినిపించారు.

## 'జనగణన' నోటిఫికేషన్.. గెజిట్ విడుదల చేయనున్న కేంద్ర ప్రభుత్వం

కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు.జనాభా లెక్కల సన్నాహాలపై సమీక్షించేందుకు కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సహా ఇతర అధికారులతో అమిత్ షా ఆదివారం భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని నిర్ణయించారు. గెజిట్ రిలీజైన అనంతరం జనాభా లెక్కల ప్రక్రియ అధికారికంగా ప్రారంభమవుతుంది.జనగణన రెండు దశల్లో జరగనున్నట్టు ఇప్పటికే కేంద్ర స్పష్టం చేసింది. జమ్మూ కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని కొండ ప్రాంతాల్లో 2026 అక్టోబర్ 1 నుంచి ప్రారంభం కానుండగా, దేశంలోని మిగతా ప్రాంతాల్లో 2027 మార్చి నుంచి ప్రారంభం అవుతుంది. దీనితో పాటే కులగణన కూడా జరగనుంది. ఇంటింటికీ సర్వే నిర్వహించడానికి 34 లక్షల మంది సర్వేయర్లు, సూపర్‌వైజర్లను నియమించింది. వారు క్షేత్రస్థాయి నుంచి డేటాను సేకరిస్తారు. అలాగే లక్షా 30 వేల మంది జనాభా లెక్కల అధికారులను నియమిస్తారు. ఈ ఉద్యోగులందరూ జనాభా లెక్కల కోసం క్షేత్రస్థాయి సర్వే పూర్తి చేసి డేటాను సిద్ధం చేస్తారు. కాగా, ఇవి 16వ జనాభా లెక్కలు కావడం గమనార్హం

## 'పథకాలపై ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారు'

ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై వైసీపీ నేత, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ..ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో విఫలమైందని బుగ్గన విమర్శించారు. పథకాల అమలు పై ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. హామీలపై నిలదీస్తే తోక కట్ చేస్తామంటున్నారు. అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాజీ మంత్రి బుగ్గన మండిపడ్డారు.సంపద సృష్టిస్తామని హామీలు ఇచ్చి, 30 శాతం అప్పులు పెంచారని దుయ్యబట్టారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను అమలు చేశామని అంటున్నారు. కానీ.. రాష్ట్రం(%ూాఅస్త్రత్తీఘ ్రాత్తీఘఎవంష్ట్ర%)లో ఉచిత బస్సు ప్రయాణం, రైతుబంధు, నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.1500 హామీలు ఏమయ్యాయని బుగ్గన ప్రశ్నించారు. అమలు చేయాలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపోతే, రాష్ట్రంలో మద్యం తప్ప, ఏ వ్యాపారం సాగడం లేదని మాజీ మంత్రి బుగ్గన ఆరోపించారు. జీఎస్టీ వసూళ్లలో 24 శాతం ఆదాయం తగ్గిందని ఆయన విమర్శించారు.

## జగన్‌కు దిక్కుతోచకే విమర్శలు

తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికీ రూ.13 వేలు అందిస్తే జగన్‌రెడ్డికి దిక్కుతోచట్లేదని, ఇష్టానుసారం మాట్లాడుతున్నాడని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. మచిలీపట్నంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కుటుంబంలో ఒక్క విద్యార్థికే జగన్ సాయం చేశారని, కూటమి ప్రభుత్వం మాత్రం పిల్లలందరికీ అమలు చేస్తోందన్నారు. రూ.15 వేలలో రూ.2 వేలు జేబులో వేసుకుంటున్నారని వైసీపీ నాయకులు విమర్శించడం హాస్యాస్పదమని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో రూ.2 వేలు కట్ చేసి పాఠశాల అభివృద్ధికి వాడారని, ఇప్పుడు కూడా అదే జరిగిందని తెలిపారు. నాడు మిగిల్చిన రూ.2 వేలు జగన్ జేబులోకి వెళ్లాయా అని ప్రశ్నించారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్నారు. విలేకరుల సమావేశంలో మార్కెట్ యార్డు చైర్మన్ కుంచే నాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో టెక్ కోర్సులు

జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు, ఎన్జీఓ ప్రతినిధులతో ఎంఓయూ పత్రాలపై సంతకాలు చేశారు.నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్ స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే ఆధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్ దార్ నిర్వహిస్తున్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ ఆధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ వంటి సంస్థలు ఎంఓయూ కుదుర్చుకున్న ఎన్జీవోల జాబితాలో ఉన్నాయి.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, ప్రత్యేక కార్యదర్శి హరిత, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పాఠశాల విద్యా సంచాలకులు నర్సింహారెడ్డి, త్వరలో పాఠశాల విద్యా సంచాలకుడిగా బాధ్యతలు చేపట్టనున్న నవీన్ తదితరులు పాల్గొన్నారు.సర్కారు బడుల్లో అత్యాధునిక బోధన సేవలను ఉచితంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆరు ప్రముఖ సంస్థలతో ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో విద్యాశాఖ అధికారులు ఎంవోయూలు కుదుర్చుకున్నారు. దీంతో పాఠశాలల్లో ఆధునిక బోధన సదుపాయాలు అందనున్నాయని ప్రభుత్వం తెలిపింది. ప్రముఖ వాణిజ్యవేత్త నందన్ నీలేకని సారథ్యంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ సారథ్యంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే ఆధ్వర్యంలోని ఫిజిక్స్‌వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్దార్ నిర్వహిస్తున్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ ఆధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థలతో ఈ ఒప్పందాలు జరిగాయి. ఎంవోయూ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు. ఎక్‌స్టెప్ ఫౌండేషన్ 540 పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై పని చేస్తుంది. 33 జిల్లాల పరిధిలో 5వేలకుపైగా పైగా ప్రాథమిక పాఠశాలలకు దీన్ని విస్తరిస్తుంది. మూడు నుంచి ఐదో తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్ భాషలతోపాటు మ్యాథ్స్‌పై బేసిక్స్‌ను అందిస్తుంది. ఫిజిక్స్‌వాలా ఇంటర్మీడియట్ విద్యార్థులను నీట్, జేఈఈ, క్లాట్ పరీక్షలకు సన్నద్ధులను చేస్తుంది. పాఠశాలస్థాయి నుంచే పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తుంది. ఖాన్ అకాడమీ రాష్ట్రంలో 6 నుంచి పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలకు అనుగుణంగా వీడియో ఆధారిత సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్‌పై శిక్షణ ఇస్తుంది. ప్రజ్వల ఫౌండేషన్ 6వ తరగతి నుంచి క్లాస్ 12 వరకు విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తుంది. పైజామ్ ఫౌండేషన్ ఒకటో తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు కోడింగ్ మరియు కంప్యూటేషనల్ థింకింగ్‌పై శిక్షణ ఇస్తుంది. ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ రాష్ట్రంలో పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేలకు పైగా పిల్లలను తిరిగి బడిలో చేర్పించటంతో పాటు బాలికల అక్షరాస్యత, విద్యావకాశాలను మెరుగుపరుస్తుంది. ఇంజనీరింగ్ ఫీజుల పెంపును వాయిదా వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రైవేటు కాలేజీల జమా ఖర్చుల ప్రతిపాదనలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అసలు ఇంజనీరింగ్ ఫీజులు పెంచాల్సిన అవసరం ఉందా? అని కూడా ఆయన అధికారులను ప్రశ్నించినట్టు తెలిసింది. శుక్రవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారుపాఠశాలల నిర్వహణ, ఇంజనీరింగ్ కాలేజీల కౌన్సెలింగ్ షెడ్యూల్, టీచర్ల సమస్యలు, ప్రభుత్వ బడుల్లో ప్రవేశాల పెంపు, గురుకుల హాస్టళ్ల నిర్వహణ తదితర అంశాలపై చర్చ జరిగింది. ప్రధానంగా ఇంజనీరింగ్ ఫీజుల విషయమై సీఎం.. అధికారులను అనేక ప్రశ్నలు అడిగినట్టు తెలిసింది. అధికార వర్గాల సమాచారం ప్రకారం.. ప్రైవేటు కాలేజీలపై గతంలో వేసిన టాస్క్‌ఫోర్స్ నివేదికలోని అంశాలేంటి? అని నిలదీశారు.ఫ్యాకల్టీ లేకపోవడం, ఇష్టానుసారం సీట్లు పెంచుకోవడం, అడ్డగోలుగా ఫీజులు వసూలు చేయడం వంటి అంశాలపై టాస్క్ ఫోర్స్ తనిఖీల్లో తేలిందేంటని ప్రశ్నించారు. అయితే, అధికారులు ఇందుకు సంసిద్ధంగా లేకపోవడంతో సమాధానం చెప్పలేకపోయారు. దీంతో ముఖ్యమంత్రి వారిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'సమీక్షకు వచ్చేటప్పుడు కనీసం అవసరమైన నివేదికలతో రావద్దా?'అంటూ ప్రశ్నించారు. ఫీజులకు, ఇంజనీరింగ్ కౌన్సిలింగ్‌కు లింక్ పెట్టడం సరికాదు.. కాలేజీలపై పూర్తి అధ్యయనం చేసిన తర్వాతే ఫీజుల వ్యవహారం చూద్దాం అని అన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకుల పాఠశాలలకు బిల్లులు విడుదల చేయలేదని యజమానులు తాళం వేయడంపై సీఎం సీరియస్‌గా స్పందించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఇంత జరుగుతుంటే కనీసం ప్రభుత్వం దృష్టికి ఎందుకు తేలేదని నిలదీశారు. విద్యాశాఖ అధికారులు పనిచేస్తున్నారా? లేదా? అనే అనుమానం కలుగుతోందంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. స్కూళ్ళు రీ ఓపెన్ అయిన తర్వాత ప్రభుత్వ స్కూళ్ళల్లో చేరిన విద్యార్థుల సంఖ్యను అధికారులు వివరించలేకపోవడం కూడా సీఎంను ఆగ్రహానికి గురి చేసింది.బడిబాట కార్యక్రమం ఎక్కడా సజావుగా సాగడం లేదని, టీచర్లు దీన్ని సీరియస్‌గా తీసుకోలేదని, ఉన్నతాధికారులు కూడా పట్టించుకోలేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. చాలాచోట్ల పుస్తకాలు, దుస్తులు అందడం లేదని విమర్శలు వస్తున్నా అధికారులు స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించినట్టు తెలిసింది. ప్రైవేటు జూనియర్ కాలేజీలు ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్నాయని, నిబంధనలు ఏమాత్రం పాటించడం లేదని, దీనిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని అధికారులను ప్రశ్నించారు. దీనికి అధికారులు ఇచ్చిన వివరణపై కూడా సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. ప్రైవేటు స్కూళ్ళల్లో 25 శాతం ఉచిత సీట్లు ఇచ్చే అంశంపై కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని సీఎం ప్రస్తావించారు. ఇరవై మందికన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకుని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యాశాఖపై సీఎం శుక్రవారం నిర్వహించిన సమీక్షకు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం ఆదేశించారు.నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని సూచించారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి పాల్గొన్నారు.

# 'ఆనాడు ఆదిలాబాద్ జిల్లాలో ఆ కార్యక్రమం ప్రారంభించా'

గ్రామీణ ప్రాంత మహిళల భాగస్వామ్యంతో గ్రామాల ఆర్థికాభివృద్ధిని సాధించడమే ఆనాటి ప్రాజెక్టు లక్ష్యం. అది కాలక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ గా రూపాంతరం చెందిందని సీఎం పేర్కొన్నారు.ఈ క్రమంలో అప్పటి నుంచి లక్షలాది గ్రామీణ మహిళల జీవితాలలో, వేలాది గ్రామాల్లో నిరంతరం అభివృద్ధి వెలుగులు నింపుతూ గ్రామీణ పేదరిక నిర్మూలనకు సెర్ప్ నిరంతరం కృషి చేస్తోంది అన్నారు. సెర్ప్ కార్యకలాపాలలో భాగస్వాములవుతూ.. నవసమాజ నిర్మాత లై గ్రామీణ పేదరిక నిర్మూలనను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకు వెళ్తున్న గ్రామీణ మహిళలకు.. వారిని ప్రగతి పథంలో నడిపిస్తున్న సెర్ప్ ఉద్యోగులకు సీఎం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా అభినందనలు తెలియజేశారు.విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో యోగా డే ఏర్పాట్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. తొలుత బీచ్ రోడ్డులో కాళీ మాత గుడి వద్దకు ఆయన చేరుకున్నారు.అక్కడ నుంచి పార్కు హోటల్ వరకూ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానానికి చేరుకున్నారు. యోగా ఏర్పాట్లకు సంబంధించి ఆయన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. బీచ్ రోడ్డు లేఅవుట్‌ను ఆయనకు అధికారులు వివరించారు. ఈ రోజు నుంచి మూడు రోజుల పాటు అన్ని ప్రాంతాల్లో మాక్యోగా జరుగుతుందన్నారు. ఆ మాక్ యోగాలో పాల్గొన్న వారే ఇక్కడికి వస్తారని అధికారులు తెలిపారు. సీఎం వెంట మంత్రులు పొంగూరి నారాయణ, డోలా బాల వీరాంజనేయ స్వామి, సీఎం విజయానంద్, స్పెషల్ సెక్రటరీ కృష్ణబాబు తదితరులు ఉన్నారు.'యోగా ఫర్ వన్ ఎర్త్- వన్ హెల్త్' నినాదంతో ఈ ఏడాది విశాఖలో యోగా దినోత్సవం నిర్వహించనున్నారు. విశాఖలో యోగా దినోత్సవాన్ని గ్లోబల్ ఈవెంట్‌గా నిర్వహించేలా మార్గదర్శకాలు జారీ అయ్యాయి. యోగా దినోత్సవానికి 5 లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు. అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు స్వయంగా సీఎం చంద్రబాబు రేపు విశాఖకు వెళ్లనున్నారు. ఇప్పటికే యోంగాంధ్రకు సంబంధించి రెండు కోట్ల మంది యోగాకు రిజిస్టర్ అవుతారు అనుకుంటే, రెండు కోట్ల 20 లక్షల మంది రిజిస్టర్ అయ్యారు.పశ్చిమగోదావరి జిల్లాలో అత్యధికంగా 8,50,000 మంది యోగా రిజిస్టర్ చేసుకున్నారు. 20లక్షల మంది యోగా సర్టిఫైడ్ ప్రాక్టీషనర్లను తయారు చేసేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. మొత్తంమీద యోగాంధ్ర నిర్వహణపై ఏపీ ప్రభుత్వం భారీ కసరత్తు చేస్తోంది. యోగా నిర్వహణలో రికార్డులను సృష్టించాలని భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించింది.విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ రోజు విశాఖకు చేరుకున్నారు. ఆయనకు ఎంపీ సీఎం రమేష్, మంత్రి కొల్లు రవీంద్ర, ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజాప్రతినిధులు, ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు, పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈ నెల 21న విశాఖలో జరగనున్న ప్రపంచ యోగా దినోత్సవ ఏర్పాట్ల పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించనున్న సమీక్షలో మంత్రి నారా లోకేష్ పాల్గొంటారు. విశాఖలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు ఇప్పటికే లోకేష్ పిలుపునిచ్చారు. ఈ నెల 21 రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న యోగాంధ్రలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ పలు వ్యాఖ్యలు చేశారు.''చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవముంది. నిజం నిలకడ మీద తెలుస్తుంది. ఇప్పటికి మూడు సార్లు పిలిచారు.. 30 సార్లు పిలిచినా విచారణకు వస్తా. కేసీఆర్, హరీశ్‌రావును కాళేశ్వరం కమిషన్ ఎదుట కూర్చోబెట్టి పైశాచిక ఆనందం పొందారు. ఇవాళ నన్ను ఏసీబీ విచారణకు పిలిచి మానసిక ఆనందం పొందుతున్నారు. అరెస్టు కూడా చేయొచ్చు. తెలంగాణ కోసం గతంలో జైలుకు వెళ్లొచ్చాం. మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడేది లేదు. ఒకసారి కాదు.. వంద సార్లయినా జైలుకు వెళ్తాం. కేసీఆర్ లక్షల సైన్యాన్ని టచ్ చేసే ధైర్యం మీకు లేదు. మన ఇద్దరిపైనా ఏసీబీ కేసులు ఉన్నాయి. లైడిటెక్టర్ పరీక్షకు సిద్ధంగా ఉన్నారా?ఫార్ములా ఈ-రేసు వల్ల తెలంగాణ ఖ్యాతి పెరిగింది. మీ చర్యలతో రాష్ట్రం పరువు పోతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయండి. రైతుబంధు ఎలక్షన్ బంధుగా మార్చారు. కాంగ్రెస్, భాజపా తోడు దొంగలే" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.ఫార్ములా ఈ-రేసు కేసులో నేడు బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరుకాబోతున్నారు. ఈ క్రమంలోనే నందినగర్‌లోని నివాసంలో కేసీఆర్ తో భేటీ అయ్యారు.అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'నిజం నిలకడ మీద తెలుస్తుంది. మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడను. 420 హామీలు, డిక్లరేషన్లపై ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటా. ఒకసారి కాదు.. వందసార్లు పిలిచినా విచారణకు వస్తా.. తప్పు చేయనప్పుడు భయం ఎందుకు ఉంటుంది. తెలంగాణకు బీఆర్ఎస్సే శ్రీరామరక్ష. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే లై డిటెక్టర్ టెస్ట్‌కు రావాలి' అని కేటీఆర్ మరోసారి సవాల్ విసిరారు.'మా మీద కేసులు బనాయించి.. మమ్మల్ని ఇబ్బంది పెట్టినంతమాత్రాన భయపడుతామనుకుంటే.. అది మీ పిచ్చితనమే అవుతుంది. ఎట్టి పరిస్థితుల్లో తగ్గేదే లేదు. ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటాం. కేసీఆర్, హరీష్ రావులను కాళేశ్వరం కమిషన్ ఎదుట కూర్చోబెట్టారు. నన్ను మళ్లీ మళ్లీ ఏసీబీ విచారణకు పిలుస్తున్నారు. అవసరమైతే నన్ను అరెస్టు కూడా చేస్తారు కావచ్చు. మాకు జైళ్లు, కేసులు కొత్త కాదు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కూడా జైలుకు వెళ్లొచ్చాను. జైలుకు వెళ్లేందుకు నాకు భయం లేదు. అయినా సరే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాటం చేస్తాం.స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తోందని సంకేతాలు వస్తున్నాయి. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తవ్వకుండానే హడావిడిగా ఎన్నికలు నిర్వహించే కుట్ర చేస్తున్నారు. ఇదంతా రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా బీసీలు గమనించాలి. ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.''విచారణకు రమ్మని ఇప్పటికే మూడుసార్లు పిలిచారు.. ఇంకో 30 సార్లు పిలిచానా వస్తా. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గతంలో జైలుకు వెళ్లా.. ఇప్పుడు మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడను" అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఫార్ములా వన్ రేసింగ్ లో అవినీతి జరిగిందనే ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే.

## పేరుకేమో పరామర్శ... చేసింది అరాచకం

రాళ్ల దాడిపై జగన్ చేసిన పోస్టుల్ని చూస్తే ఇందులో కచ్చితంగా కుట్ర కోణం ఉందని తెలుస్తోందన్నారు. జగన్ పొదిలికి వెళ్లింది పొగాకు రైతుల్ని పరామర్శించడానికా లేక విధ్వంసం సృష్టించడానికా అని ప్రశ్నించారు. మహిళలు, పోలీసుల మీద రాళ్లు వేయించడం, ర్యాలీలో 'ఎవరైనా రానీ.. తొక్కిపడేస్తాం' అని ప్లకార్డులు ప్రదర్శించడంలో మీ ఉద్దేశమేంటని నిలదీశారు. పొగాకు రైతుల పరామర్శకు వెళ్తే 'రైతులకు న్యాయం చేయాలి', 'పొగాకు రైతులను ఆదుకోవాలి' అనే ప్లకార్డులు ఉంటాయి గానీ 'తొక్కిపడేస్తాం' అని ప్లకార్డులు ప్రదర్శించడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో ఆదివారం మంత్రి విలేకర్లతో మాట్లాడారు. జగన్ ర్యాలీలో మహిళలు, పోలీసులపై జరిగిన రాళ్ల దాడి వీడియోను ప్రదర్శించారు.'పొదిలి ఘటనలో పోలీసులు అదుపులోకి తీసుకున్న నిందితులపై గతంలోనే తీవ్రమైన కేసులున్నాయి. అయినా రైతులపై కేసులు పెట్టారంటూ జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. పోలీసుల అదుపులో ఉన్న రావూరి చిన్నవెంకటరాజులు మీద 2006లో క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. మరో నిందితుడు షేక్ మజ్నూపై జగన్ ప్రభుత్వంలోనే హత్యాయత్నం, దోపిడీ కేసులు పెట్టారు. వీరితోపాటు మరో 9 మందిపై కేసులు ఉన్నాయి' అని మంత్రి వివరించారు. '40 వేల మందిమి ఉన్నాం. వంద మంది పోలీసుల మీద దాడి చేస్తే వాళ్లు ఏమైపోతారు', 'పోలీసుల మీద ఎదురు తిరుగుతాం.. ఏదైనా చేసేస్తాం' అని జగన్ మాట్లాడుతున్నారు. ఇలాంటివి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. మీకు రైతు సమస్యలపై చిత్తశుద్ధే ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడండి. జగన్ అసెంబ్లీకి వచ్చిన ఒక్కసారీ పదవి ఇవ్వండని డిమాండ్ చేశారే తప్ప ప్రజా సమస్యలపై ప్రశ్నించారా?" అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్ మీడియాలో డిబేట్ల పేరుతో మహిళల్ని అవమానించారంటూ పొదిలిలో మహిళలు నిరసన చేస్తుంటే వారిపై రాళ్లు, చెప్పులతో దాడి చేయిస్తారా? అని మంత్రి కొలుసు పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. పొదిలిలో వైసీపీ కార్యకర్తలు రెచ్చగొట్టేలా రాసుకొచ్చిన ప్లకార్డులను.. మహిళలు, పోలీసులపైకి వైసీపీ కార్యకర్తలు రాళ్లు రువ్వుతున్న వీడియోలను ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి విలేకరుల సమావేశంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళ్లిన జగన్.. తన వెంట వచ్చిన వారి వద్ద ఉన్న ప్లకార్డులను పరిశీలించారా? అని మంత్రి ప్రశ్నించారు.

# 'జగన్ అంటేనే నమ్మకం.. చంద్రబాబు అంటేనే మోసం'

'వెన్నుపోటు' పుస్తకాన్ని వైఎస్సార్‌సీపీ నేతలు ఆవిష్కరించారు. కన్న బాబురాజు, కంబాల జోగులు, అదీప్ రాజు, పెట్ల ఉమాశంకర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ నేతలపై కూటమి సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతుంది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారు. ఏడాది కాలంలో లక్ష యాభై వేల కోట్ల అప్పు తప్ప చేసిందేమీ లేదు.. త్వరలో అక్రమ మైనింగ్‌పై కూడా పోరాటం చేస్తాం. వైఎస్ జగన్ చెప్పిన హామీలతో పాటు చెప్పని హామీలను కూడా అమలు చేశారని గుడివాడ అమర్‌నాథ్ గుర్తు చేశారు.కూటమి మోసాలపై వెన్నుపోటు పుస్తక ఆవిష్కరణ.. విశాఖపట్నం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ పుస్తకాన్ని ఎంపీ బాబురావు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, కేకే రాజు, వాసుపల్లి గణేష్ కుమార్ తదితరులు ఆవిష్కరించారు.

అక్రమాల్లో చంద్రబాబు పీహెచ్‌డీ

పేద ప్రజలను మోసం చేయడం.. అక్రమాలు చేయడంలో చంద్రబాబు వేయి పీహెచ్‌డీలు చేశాడు. వైఎస్ జగన్ సంక్షేమ పాలనను ప్రజలు మర్చిపోలేకపోతున్నారు. మోసం పోయాం అని గ్రహించి ప్రజలు మళ్లీ జగన్‌ను గెలిపించాలని అనుకుంటున్నారు. జగన్ అంటే నమ్మకం.. బాబు అంటే మోసం అని ప్రజలకు వివరించాలి.

హామీలు అమలు చేయడంలో చంద్రబాబు విఫలం

ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు వైఫల్యం చెందారు. వైఎస్ జగన్ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందించారు. నాడు ఏడాదిలో జగన్ అన్ని పథకాలను అమలు చేశారు. జగన్ ఇచ్చిన మాట మీద నిలబడితే.. బాబు మోసం చేశాడు. ఎల్లో మీడియాలో ప్రతీ రోజూ అబద్ధపు కథనాలు రాస్తున్నారు. హామీల గురించి ఎవరైనా మాట్లాడితే కేసులు పెడతామని లోకేష్ బెదిరిస్తున్నాడు.

అప్పులు చేయడం సంపద సృష్టించడమా?

గతంలో మూడు సార్లు సీఎంగా చేసిన బాబు ఎప్పుడూ ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. ప్రజలను బాబు మరోసారి మోసం చేశాడు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం సరే.. మహిళలకు రక్షణ కల్పించలేకపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆడ పిల్లలుగా పుట్టడమే పాపమా అన్నట్టు ఉంది. ప్రభుత్వ దృష్టి అంతా అమరావతి అవినీతిపైనే ఉంది. ఏడాదిలో జగన్ 90 శాతం హామీలు అమలు చేశారు. బాబు చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగింది

చంద్రబాబు ఒక్కడే ఎప్పుడూ జగన్‌ను ఢీ కొట్టలేడు. పవన్, బీజేపీని కలుపుకొని బాబు గెలిచాడు. జగన్‌కు 40 శాతం ఓట్లు ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం. లోకేష్ నాయకుడిగా ఎదగలేడు.. ఆయన నాయకత్వం ముందుకు సాగదు. సంపద సృష్టిస్తా అని అధికారంలోకి వచ్చి.. అప్పు చేసి తల్లికి వందనం ఇచ్చారు. అసెంబ్లీని రబ్బర్ స్టాంప్‌లా చేస్తున్నారు. ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని హరిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు అనంతరం జగన్ 30 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారు. జగన్ మచ్చ లేని నాయకుడు.. ఆయన ఏ తప్పు చేయలేదు. నాయకులు, అధికారుల తప్పిదం వలన ఓడిపోయాం. కూటమి పాలనలో తప్పులు చేసిన వారు ఎక్కడున్నా తీసుకొస్తాం కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేంద్ర ప్రభుత్వం పైసా సాయం చేయలేదని, కానీ ఏపీ అక్రమంగా చేపడుతున్న గోదావరి%-% బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు మాట సాయం, మూట సాయం అందిస్తోందని మండిపడ్డారు. 'బనకచర్ల ప్రాజెక్ట్ పేరిట ఏపీ చేస్తున్న జల దోపిడి %-% కాంగ్రెస్ మౌనం'అనే అంశంపై హరీశ్‌రావు శనివారం తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.'రేవంత్ ప్రభుత్వం ప్రతిపక్షాన్ని ఇరిటేట్ (అసహనానికి గురిచేయటం) చేయడం తప్ప ఇరిగేషన్‌పై దృష్టి పెట్టడం లేదు. బనకచర్ల లింక్ ద్వారా గోదావరి జలాలను ఏపీ అక్రమంగా తరలించుకుపోతున్నా ప్రతిపక్షాలపై కేసులు, విచారణలు, మంత్రివర్గ విస్తరణ అంటూ సీఎం దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నాడు. నీటిపారుదలపై అఖిలపక్ష సమావేశానికి ముందుకు రాకుండా తాము సన్నద్ధం కాలేదని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్తున్నాడు.బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేకున్నా కేంద్రం నిబంధనలు ఉల్లంఘిస్తూ ఏపీకి వత్తాసు పలుకుతోంది.


# అన్నదాతల ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత బాధాకరం : ప్రత్తిపాటి

చనిపోవడం సమస్యలకు పరిష్కారం కాదని రైతులు గ్రహించాలి.

మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది.

రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపింది జగన్ కాదా?

ఐదేళ్లపాటు అన్నదాతల్ని, వ్యవసాయాన్ని గాలికి వదిలేసి, ఇప్పుడు ప్రజల ప్రభుత్వంపై విమర్శలు చేయడం వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్ల, తూబాడు గ్రామాల్లో రైతులు ఆత్మహత్యలకు పాల్పడటం తీవ్ర బాధాకరం.నాదెండ్ల గ్రామానికి చెందిన నాశం ఆదినారాయణ, తూబాడు వాసి శిరిబోయిన గోపాల్ రావులు మంగళవారం ఆత్మహత్యకు పాల్పడ్డారన్న వార్తవిని ఆవేదనకు గురయ్యాను. నిజంగా వారి మరణవార్త తీవ్రంగా కలచివేసింది. ప్రభుత్వ ఆదేశాలతో అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లలో ఉన్నందున, మృతుల గ్రామాలకు వెళ్లి వారి కుటుంబసభ్యులతో మాట్లాడాలని స్థానిక నాయకుల్ని ఆదేశించాను. వారి కుటుంబసభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పాను. మరణించిన వారి కుటుంబాలకు చంద్రన్నబీమా వారంరోజుల్లో చంద్రన్నబీమా ఆర్థిక సాయం అందచేయాలని అధికారుల్ని ఆదేశించాను. ప్రభుత్వం తరుపున మృతుల కుటుంబాలకు తగిన పరిహారం అందేలా చూస్తానని చెప్పడం జరిగింది. చెప్పిన వెంటనే టీడీపీనేతలు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్ మోహన్, కామినేని సాయిబాబు, వేములపల్లి బసవయ్య, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, నెల్లూరి వెంకయ్య, శరత్, మొగిలి నాగలక్ష్మి తదితరులు రైతు కుటుంబాలను పరామర్శించి, కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.

**ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావని రైతులు గ్రహించాలి**


అప్పులబాధ, ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యలకు పాల్పడితే సమస్యలు పరిష్కారం కావని రైతులకు సూచిస్తున్నాను. కొండంత కష్టం వచ్చినా గుండెధైర్యంతో ఎదుర్కోవడం రైతులకు తెలిసిందే. వారు నిత్యం ఎన్నో సమస్యలు... సవాళ్లు అధిగమిస్తూనే దేశానికి, రాష్ట్రానికి తమ వంతు సహాయసహకారాలు అందివ్వడం నిజంగా చాలా గొప్ప విషయం. అలాంటి రైతులు తొందరపడి ఆత్మహత్యలకు పాల్పడి, తమ కుటుంబాలను రోడ్డునపడేయవద్దని కోరుతున్నాను.

**చంద్రబాబు నిరసన తెలిపేవరకు జగన్ రైతులకు బీమాసొమ్ము ఇవ్వలేదు..**

రైతాంగ సమస్యలు.. వ్యవసాయ వెతలపై గత పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. నాడు ప్రతిపక్షనేత హోదాలో చంద్రబాబు అసెంబ్లీలో నిరసన తెలిసేవరకు జగన్ రెడ్డి రైతులకు పంటలబీమా సొమ్ముకూడా విడుదలచేయలేదు. పోలవరం సహా ప్రధాన ప్రాజెక్టుల్ని జగన్ గాలికి వదిలేశాడు. ప్రాజెక్టుల గేట్ల మరమ్మతులు కూడా పట్టించుకోకుండా అమాయకుల చావులకు కారకుడయ్యాడు. అలాంటి రైతు వ్యతిరేక గుడ్డి ప్రభుత్వంపై చంద్రబాబు ఐదేళ్లు నిర్విరామంగా పోరాడారు. కూటమిప్రభుత్వం ఏడాదిలో రైతులకు ఎంతో మేలుచేసింది. ధాన్యం కొనుగోళ్లు జరిపి, సకాలంలో రైతులకు డబ్బులు అందించింది. జగన్ రైతులకు తలనొప్పిగా మార్చిన భూరక్ష-భూహక్కు పథకాన్ని పక్కనపెట్టింది. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి, రైతుల భూముల్ని కాపాడింది. పోలవరం నిర్మాణంపై ప్రత్యేక దృష్టిపెట్టింది. వచ్చేనెలలో అన్నదాతా సుఖీభవ అమలుచేయనుంది. కల్తీ విత్తనాలు, ఎరువుల కట్టడికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేసింది. ఇవేవీ జగన్ కు, వైసీపీనేతలకు కనిపించవు. వారికి కావాల్సింది ప్రజల మధ్య విద్వేషాలు రేపి, రాష్ట్రాన్ని అతలాకుతలం చేయడమే. అందుకోసమే ప్రతి అంశాన్ని రాజకీయం చేసి, తమకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తున్నారు" అని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరు సదాశివరావు , నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ , చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జువ్వాజి మదన్ మోహన్ , ఎడ్లపాడు మండలం అధ్యక్షులు కామినేని సాయిబాబు , వేములపల్లి బసవయ్య , వేములపల్లి వెంకటేశ్వర్లు, యనమదల సూర్యనారాయణ పలువురు గ్రామ నాయకులు, మండల నాయకులు విచ్చేశారు.

# ప్రధాని మోడీ ధ్యేయం వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి చేరువ







అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించడమే

-సబ్ కా సాత్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్

ఓటు బ్యాంకు రాజకీయాలకు బిజెపి దూరం

-ఆపరేషన్ సిందూర్ తో మన జవాన్ల శక్తి ప్రపంచానికి తెల్సింది

-వృత్తి నిపుణుల సమావేశంలో ఎంపీ పురందేశ్వరి

**రాజమహేంద్రవరం, జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించినపుడు అనుకున్న లక్ష్యం చేరుకోగలమని భావించి అందుకు అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోడీ అడుగులు వేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.స్థానిక జె ఎన్ రోడ్డులోని చెరుకూరి ఫంక్షన్ హాల్ లో భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన పై ఎగ్జిబిషన్ ని ప్రారంభించారు. అనంతరంప్రధాని మోడీ 11 ఏళ్ల సుపరిపాలన, ప్రజా సంక్షేమంపై వృత్తి నిపుణుల(ప్రొఫెషనల్స్) తో తూర్పు గోదావరి జిల్లా బిజెపి అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదంతో ప్రధాని నరేంద్ర మోడీ 2014ఎన్నికలకు వెళ్తే ప్రజలు ఆశీర్వదించారని, ఆ నినాదానికి సబ్ కా విశ్వాస్ జోడించి 2019ఎన్నికలకు వెళ్తే రెండోసారి ప్రజలు ఆశీర్వదించారని, 2024ఎన్నికల్లో సబ్ కా ప్రయాస్ జోడించి ఎన్నికలకు వెళ్తే మూడోసారి ప్రజలు ఆశీర్వదించారని వివరించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం ద్వారా రాష్ట్రాలు, జిల్లాలు, నగరాలూ, పట్టణాలు, గ్రామాలూ సమగ్ర అభివృద్ధి జరగాలన్న ఉద్దేశ్యంతో ప్రధాని మోడీ పనిచేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. సమాజానికి, దేశానికీ, ప్రజలకు ఏది అవసరమో అదే బిజెపి చేస్తుంది తప్ప ఓటు బ్యాంకు రాజకీయాలకు బిజెపి దూరమని ఎంపీ పురందేశ్వరి స్పష్టం చేసారు. జిడిపి 6, 7శాతం ఉంటేనే, ప్రపంచంలో నాల్గవ ఆర్థిక శక్తిగా ఎదిగితేనో సరిపోదని, అన్నివర్గాలకు సంక్షేమాన్ని అందిస్తేనే లక్షమని ప్రధాని మోడీ విశ్వసించి అందుకు అనుగుణంగా పనిచేస్తున్నారని ఆమె చెప్పారు. ఎదుగుతున్న దేశంగా కాకుండా ఎదిగిన దేశంగా ఉండాలన్నదే లక్ష్యమన్నారు. 55కోట్లమందికి బ్యాంకింగ్ రంగాన్ని చేరువ చేయడం, 4కోట్ల మందికి పక్కా గృహాలు నిర్మించడమే కాకుండా కొత్తగా మూడు కోట్ల మందికి పక్కా గృహాలు నిర్మించాలని నిర్ణయించడం, జల్ జీవన్ మిషన్ ద్వారా 15కోట్ల ఇళ్లకు కుళాయిల ద్వారా నీళ్లు అందించడం, స్వచ్ఛ భారత్ మరుగుదొడ్ల నిర్మాణం వ్యవసాయ దారులకు ఆర్ధికంగా చేయూత, 77కోట్లమందికి ఆయుష్మాన్ భారత్ కార్డులు అందజేత, గరీబ్ కళ్యాణ్ యోజన లో ఉచిత రేషన్ ఇలా ఎన్నో కార్యక్రమాలు మోడీ ప్రభుత్వం చేస్తోందని ఎంపీ పురందేశ్వరి వివరించారు. పహాల్గమ్ దాడి తర్వాత పాకిస్తాన్ కి సింధు నది జలాల నిలిపివేత, ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడం ద్వారా ఉగ్రవాదం పట్ల ఎంత కఠినంగా ఉంటామో భారత్ తేల్చి చెప్పిందని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. పాకిస్తాన్ క్షిపణులు, డ్రోన్ల ప్రయోగిస్తే మన జవాన్లు సమర్ధవంతంగా తిప్పికొట్టి ప్రపంచానికి మన శక్తి సామర్యలు చాటిచెప్పారని ఆమె అన్నారు. మనం ప్రయోగించిన బ్రహ్మోస్ , ఆకాష్,వంటివి భారత్ లో మేక్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ కింద తయారుచేసినవేనని ఆమె చెప్పారు. పాకిస్తాన్ ఉగ్రవాదం గురించి ప్రపంచానికి తెలియజెప్పడానికి దౌత్య బృందాలను పంపిస్తే, అందులో ఒక బృందంలో సభ్యురాలిగా పాల్గొని వెళ్లడం తన అదృష్టమని ఆమె చెప్పారు. సింధు నది జలాలను ఆపేయడాన్ని మానవ హక్కుల ఉల్లంఘనగా ఒక దేశంలో ప్రశ్నించడంతో నవవధువు ఎదుట భర్తను కాల్చి చంపడం, పిల్లల ముందు తండ్రిని కాల్చి చంపడం మానవ హక్కుల ఉల్లంఘన కాదా అని అడిగేసరికి సమాధానం లేదని ఎంపీ పురందేశ్వరి చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో కూడా కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తోందన్నారు.

**-వ్యూహ రచనలో మోడీ , అమిత్ షా సిద్ధహస్తులు**

**-రాష్ట్రానికి కేంద్రం సంపూర్ణ మద్దతు : ఎమ్మెల్సీ సోము వీర్రాజు**

బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి నుంచి కూడా దేశంలో అభివృద్ధి పరంగా కార్యక్రమాలు మొదలై వేగంగా ఇప్పుడు కొనసాగుతున్నాయని అన్నారు. ఏడాదికి మూడువేల కోట్లు ఆంధ్రప్రదేశ్ విద్యారంగ అభివృద్ధికి కేంద్రం కేటాయిస్తూ వస్తోందన్నారు. అలాగే వైద్య రంగానికి, స్వచ్ఛ భారత్ కింద మరుగుదొడ్లు, ఇళ్ల నిర్మాణం ఇలా అన్నింటికీ కేంద్రం సహకారం అందిస్తూ, సంపూర్ణ మద్దతు అందిస్తోందని ఆయన చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తిచేయడానికి నిధులు ఇచ్చిందని ఈ ప్రాజెక్ట్ పూర్తి అవుతుందని సోము వీర్రాజు అన్నారు. కేంద్రం ప్రతిపాదించిన నదుల అనుసంధానం అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అందిపుచ్చుకున్నారని అందుకే బానకచర్ల ప్రాజెక్ట్ ఎత్తుకున్నారని ఆయన చెప్పారు. దీనికి కూడా కేంద్రం డబ్బులు ఇస్తుందని, ఇది పూర్తయితే తెలుగుగంగ, హంద్రీ నీవా వంటి ప్రాజెక్టులకు కూడా మేలు కలిగి, అన్నిప్రాంతాలో నీరున్న ప్రాంతాలుగా మారతాయని ఆయన విశ్లేషించారు. మోడీ, అమిత్ షా వ్యూహ రచనలో సిద్ధహస్తులని, అందుకే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా ప్రణాళికలు వేస్తున్నారని ఆయన చెప్పారు. మోడీ 11 ఏళ్లపాలనలో రోడ్లు, కమ్యూనికేషన్ రంగం, వైద్య రంగంలో వచ్చిన మార్పులు గురించి జీఎస్ ఎల్ అధినేత డా గన్ని భాస్కరరావు వివరించగా, వైద్య రంగంలో మార్పుల గురించి సాయి హాస్పిటల్ అధినేత డా కె విజయకుమార్, డా గురుప్రసాద్ మాట్లాడారు. జిల్లా ఇంచార్జి భగవాన్, పార్టీ నాయకులు కోడూరి లక్ష్మీనారాయణ, కంటిపూడి సర్వారాయుడు, నర్సిపల్లి హారిక, అడబాల రామకృష్ణ, క్షత్రియ బాలసుబ్రహ్మణ్యం సింగ్, పన్నాల లక్ష్మి సంతోషి, బూర రామచంద్రరావు, గుర్రాల వెంకట్రావు, ఉంనికిష్ణన్,వీర వీరాంజనేయులు ,కొయ్య వెంకటలక్ష్మి , కాలేపు సత్య సాయిరాం , నిల్లా ప్రసాద్ మంచం విజయ్ కృష్ణ ,పడాల నాగరాజు, కురగంటి సతీష్, పిల్లాడి రుద్రయ్య ,లలిత్ జెన్, మద్దిపాటి రజిని ,డాక్టర్ ఉమా, యానాపు యేసు ,రామరాజు అడపా వరప్రసాద్ , కోనంగి పవన్ త, తదితరులు . వివిధ రంగాల ప్రముఖులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## కొమరాడ మండలం సాలపదం ఈశ్వరాలయం వద్ద మంగళవారం

# సేఫ్టీ గార్డ్ తో ఈత కొడుతూ పులి వేసం బంటి వేసం తో నిరసన



**పార్వతీపురం మన్యం జిల్లా జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వరరావు పార్వతీపురం నుండి కు నేరు మీదుగా మూడు రాష్ట్రాలకెళ్లే అంత రాష్ట్ర రహదారి మార్గంలో గల సోల్ల ళ్ళ పదం దేవాలయం వద్ద గోతులు వద్ద రెండు రోజులుగా కురిసిన వర్షానికి భారీగా నీరు చేరడంతో ఆ గోతులు మరమ్మతు పనులు వేగవంతం చేయాలని వినూతన రీతిలో మంగళవారం నిరసన కనీసం లక్ష రూపాయలు మన పార్వతీపురం పురం జిల్లా రోడ్లు భవనాల శాఖ అధికారుల వద్ద మరియు మన జిల్లా కలెక్టర్ గారు వద్ద లేవా ఎంతమందిని చంపేస్తారు సార్ ప్రయాణికులకు వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రహదారిపై గోతుల్లో సేఫ్టీ గాడ్ సహాయంతో ఈదుతూ ముఖానికి పులి బొమ్మ మరియు బంటి బొమ్మ వేసుకుంటూ పూర్వకాలం అడవుల్లో చెరువులు మాదిరిగా ఈ గోతులు ఉన్నాయంటూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొల్లి సాంబమూర్తి మాట్లాడుతూ పార్వతీపురం నుండి కు నేరు మీదుగా మూడు రాష్ట్రాల కెళ్ళి రహదారి మార్గంలో కొమ్మరకుంట రైల్వే గేట్ సమీపంలోనూ మరియు జంజావతి సెంటర్లోనూ మరియు కోటిపాం బ్రిడ్జి మీద మరియు కోటిపాము జడ్పీ హైస్కూల్ వద్ద మరియు ఇందిరా నగరం వద్ద చోళ పదం దేవాలయం వద్ద అటు ఒరిస్సా ఇటు ఆంధ్ర సరిహద్దు కోనేరు గ్రామం వద్ద పెద్ద పెద్ద గోతులు ఏర్పడడంతో ప్రతిరోజు వాహనదారులు ఈ గోతుల్లో వరుసపు నీరు ఉండటం వల్ల పడిపోయి అనేక ప్రమాదాలకు గురవుతున్నారని ఈ విషయం పైన అనేకసార్లు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ కూడా రోడ్లు భవనాల శాఖ అధికారులు మా దగ్గర పైస లేదంటూ సమాధానం తప్ప ఎక్కడ పూర్తిస్థాయిలో ఈ గోతులు కప్పే పరిస్థితి లేదని గతంలో అనేక విధాలుగా ఆందోళన చేసిన నేపథ్యంలో సంక్రాంతి ముందు పెద్ద పెద్ద గోతులు కప్పారు తప్ప చిన్నచిన్న గోతులు వదిలేయడం వల్ల ఈరోజు మళ్లీ మొదటకి ఈ గోతులు పరిస్థితి వచ్చే పరిస్థితి ఉందని కాబట్టి వెంటనే ఈ ప్పటికైనా ఈ గోతులన్నీ పూర్తివేసి అటు వాహనదారులు ఇటు ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నాం లేని యెడల ఇంకా ఈ పోరాటాన్ని జిల్లా వ్యాప్తంగా ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారికి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయుచున్నాము ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటేష్ శివుని నాయుడు మరియు ప్రయాణికులు పాల్గొన్నారు సో ల్ల పదం దేవాలయం వద్ద అంతరాష్ట్ర రహదారి పైన వినూతన రీతిలో నిరసన తెలియజేస్తూ ఉన్న నాయకులు ఫోటో వీడియో నాయకులు మాట్లాడుతున్న వీడియో చూడగలరు

## సుర్ల అప్పలకొండ8వ వర్ధంతి

# సందర్భంగా చీరలు, పంచులు పంపిణీ



**నాతవరం మండలం జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** శృంగవరం గ్రామంలో స్థానిక రామాలయం వద్ద మంగళవారం అప్పలకొండ ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా తన కుమారుడైన సుర్ల నూకరాజు (కాంట్రాక్టర్) నిరుపేదలకు చీరలు, పంచులు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి నర్సీపట్నం నూకాంబిక ఆలయ కమిటీ చైర్మన్ కో రుప్రోలు శ్రీనివాస్, నాతవరం టిడిపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వులబాల అప్పలనాయుడు, సుర్ల చిన్నశ్రీను, మాజీ సర్పంచ్ కొండ్రు అప్పారావు , లెక్కల శ్రీనివాసరావుతదితరులు పాల్గొన్నారు.

# కురుపాం ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు...



**పార్వతీపురం మన్యం జిల్లా ప్రతినిధి జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** దత్తిమహేశ్వరరావు గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి మంగళవారం నాడు మన్యం జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మహిళా సంఘాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహాయం ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో జిల్లా మహిళా సమాఖ్య ప్రెసిడెంట్ కె.లలితకుమారి, సెక్రెటరీ సుబ్బలక్ష్మి, ట్రెజరర్ పి.రాజేశ్వరి, తదితరులు ఉన్నారు.

# రహదారి పనులు తొందరగా పూర్తి చేసేలా చర్యలు



**పార్వతిపురం మన్యం జిల్లా ప్రతినిధి జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వరరావు రహదారి విస్తరణ పనులను తొందరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్ %ం% కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. సోమవారం నాడు కురుపాం నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న రహదారి విస్తరణ పనులను పరిశీలించారు. రహదారికి ఇరువైపులా కాలువలను పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. నిర్మాణంలో ఉన్న కాలువలను పరిశీలించారు. అలాగే గ్రామంలో డ్రైనేజీ సమస్య ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యేవెంట మండల పార్టీ అధ్యక్షులు కొండయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, జె.ఈ సుశీల, ఇంచార్జ్ ఈఓపిఆర్డి వెంకట నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# బొద్దాం కల్లెంపూడి రహదారికి తాత్కాలికి మరమ్మత్తులు

బొద్దాం గ్రామ సర్పంచ్ చొరవతో గోతులు పూడ్చివేత పనులు



**వేపాడ జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని బొద్దాం కల్లెంపూడి రహదారి శిధిలమై నిలువెత్తు గోతులతో ప్రయాణించే ప్రయాణికులకు నరకీయాతన పడుతుండేవారు. దీంతో రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించి రోడ్డు అభివృద్ధి చేయాలంటూ ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన ఆందోళన చేసిన విషయం విధితమే. దీనిపై స్పందించిన గ్రామ సర్పంచ్ భర్త ఎర్ర సన్యాసిరావు తన సొంత నిధులతో క్రషర్ బుగ్గని తెప్పించి రహదారిలో ఏర్పడ్డ గోతులను పూడ్చివేసి తాత్కాలికి మరమ్మతులను చేపట్టడంతో రహదారులు రాకపోకలకు అనుకూలంగా మారడంతో ప్రయాణికులు, అదే రహదారిలో ఉన్న దుకాణదారులు, ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి రవికుమార్ పంచాయతీ కార్యదర్శి భారతి తదితరులు ఉన్నారు.

# సోంపురం జిల్లా పరిషత్ హై స్కూల్ సందర్శన

ఎంఈఓ పి.బాల భాస్కరరావు



**వేపాడ జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి -2 పి.బాల భాస్కరరావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉదయం ప్రార్థనా సమయానికి సందర్శించి ప్రార్థనా విధానం పిల్లల చేరిక, బదిలీపై వచ్చే ఉపాధ్యాయుల వివరాల సేకరణ తల్లికి వందనం పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచే విధంగా చూడాలని, అలాగే ఉపాధ్యాయులతో పాఠశాల రెడీనెస్ గురించి వివరించారు. పాఠశాలల్లో పిల్లలను జాయిన్ చేసుకునేందుకు గాను ఇంటింటి సందర్శన చేపట్టి విద్యార్థులు తల్లిదండ్రులకు ప్రభుత్వ పథకాలపై విద్యా విధానాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించి చేరికలు పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాజు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ ఏ ఇ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కారం



**జి.మాడుగుల, జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** మండలంలో మారుమూల గ్రామాల లో హౌసింగ్ పేమెంట్ సమస్య గా మారడంతో, హౌసింగ్ అధికారులతో మాట్లాడి పరిష్కారం చేసినట్టు పీసా కమిటీ మండల ఫోరం అధ్యక్షులు రామకృష్ణ అన్నారు.మండలంలో వయ్యారిగారువు, బంగారుభూడి గ్రామంలో మొదటి హౌసింగ్ పేర్లు పేమెంట్ డిస్ప్లేఅవ్వకపోవటం వలన హౌసింగ్( %ూ.జు% ) ఈశ్వరరావు సలహాలు చూచన మేరకు మొత్తం :-25 పేర్లు ఆక్టివేషన్ అయిందని ఆ కుటుంబం సభ్యులు సంతోషం పడ్డారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో మొదటి నుండి మండల పెసా అధ్యక్షులు లకే రామకృష్ణ చొరవతో జిల్లా హౌసింగ్ (పీడీ)జి. మాడుగుల హౌసింగ్ (%ూ.జు%)అధికార్లు తొ మాట్లాడి పని జరిగేలా కృషి చేసామన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నావారు మండల ఉపాధ్యక్షులు కిల్లో శ్రీను,కోరపల్లి క్లస్టర్ పెసాఉపా ధ్యక్షులు గెమ్మెలి. పెద్దబ్బాయి బోయితేలా పంచాయతీ సూరిమెట్ల క్లస్టర్ లొంబోరి బాలన్న సోలాభం పంచాయతీ వంజంగి పాడు క్లస్టర్ పెసా కార్యదర్శి కొర్ర సోమేశ్వరరావు,గెమ్మెలి పంచాయతీ పెసా కార్యదర్శి సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకవిల్లి రాజుకు శుభాకాంక్షలు వెల్లువ

శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్







**కాకినాడ జిల్లా గండేపల్లి, జగ్గంపేట, జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన గండేపల్లి మండలం మురారి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుంక విల్లి రాజారావు (రాజు) కు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. అనంతరం గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, గండేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శివ నాగబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, తంటికొండ దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర, మలిరెడ్డి సిరి, గోరజాల వెంకన్న దొర, గద్దె అప్పన్న, సుంకవిల్లి వీర్రాజు, జగ్గంపేట మహిళా శక్తి కమిటీ సభ్యులు పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుంకవిల్లి రాజు మాట్లాడుతూ కమిటీ చైర్మన్ తో కలిసి మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రైతుల శ్రేయస్సు పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రాల పెద్ద వెంకన్న దొర, ఉండవల్లి బుల్లి రాజు, అట్రూ కాశీ విశ్వనాథం, పుచ్చకాయల సత్యనారాయణ, పుచ్చకాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు రాజకీయాలు చంద్రబాబుకే సాధ్యం

జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే వెన్నుపోటు అను పుస్తకం ఆవిష్కరణ



**వేపాడ జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో వెన్నుపోటు రాజకీయాలు చంద్రబాబుకే సాధ్యమని ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు అన్నారు. మండల కేంద్రం వేపాడలో గల ప్రెస్ క్లబ్లో మంగళవారం జగన్ అంటే నమ్మకం - చంద్రబాబు అంటే వెన్నుపోటు అని పుస్తకాన్ని ఎంపీపీ, జడ్పిటిసి మండల పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వెన్నుపోటు రాజకీయాలకు చంద్రబాబు నాయుడు ఆజ్యం పోశారని పేర్కొన్నారు.గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజల ఇంటి ముందుకు సంక్షేమ ఫలాలను పట్టుకెళ్ళి అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. నాడు ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలు చేసి ఓటర్లను నమ్మించి అధికారంలోకి వచ్చిన కూటమీ ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలను మోసం చేయడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. అశాంతి, అరాచకం, అటవీక పాలన, క్షీణించిన లా అండ్ ఆర్డర్ అంటూ దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శానాపతి అప్పారావు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వర రావు, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, కోలా సతీష్, బోజంకి శ్రీనివాస్, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సున్నిపెంట రోడ్డు మరమ్మతులు చేపట్టేందుకు సొంత నిధులు కేటాయిస్తున్నాం బుడ్డా రాజశేఖర్ రెడ్డి





**సున్నిపెంట అఖండ భూమి న్యూస్,17 :** జూన్జి శ్రీశైల మండలం సున్నిపెంటలో ప్రజల అభ్యర్థన మేరకు సొంత,, నిధులు కేటాయించి రోడ్ల మరమ్మ,,, చేపడతారని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు అనిఆయన ఆదేశాల మేరకు శ్రీశైలం మండల ఇన్చార్జ్ యుగంధర్ రెడ్డి,ఈ మేరకు భ్రమరాంబ థియేటర్, అక్క మహా సెంటర్, బస్టాండ్ సెంటర్,పోస్ట్ ఆఫీస్ రోడ్లు,,మరమ్మత్తులు త్వరలో చేపడతామని, శ్రీశైలం మండల ఇంచార్జ్,యుగంధర్ రెడ్డి తెలిపారు,, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఈ మేరకు ఆయన 15 లక్షల రూపాయల, సొంత నిధులతో ఈ రోడ్ల మధమ్మతులు, చేపడతారని ఆయన యుగంధర్ రెడ్డి తెలిపారు అదేవిధంగా వచ్చే మూడు నెలల లోపు గ్రామంలోని కొత్త రోడ్లు నిర్మిస్తామని ఆయన తెలిపారు, వచ్చే వర్షాకాలం కనుక ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకునేందుకే ఈ మరమ్మతులు చేపడతామని యుగంధర్ రెడ్డి తెలిపారు,, ఈ కార్యక్రమంలో, మండల టిడిపి నాయకులు క్లస్టర్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు,,

# మర్రివాడ రామాలయ నిర్మాణానికి టీడీపీ నాయకులు 50వేలు విరాళం.

ఎం వి వి ప్రసాద్ అని శెట్టి చిరంజీవి



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** ఆ గ్రామంలో రామాలయానికి "మేం ఉన్నాం " టీడీపీ నాయకులు ముందుకు వచ్చారు.గ్రామస్తులతో పాటుగా తోడ్పడదామని నిర్ణయించుకున్నారు. కొయ్యూరు కు చెందిన టీడీపీ నాయకులు,రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర మాజీ జిసిసి ఛైర్మెన్ ఎంవివి ప్రసాద్ , జిల్లా టిఎన్టియూసి ప్రధాన కార్యదర్శి అనిశెట్టి చిరంజీవి లు 50వేల రూపాయిలు తమ వంతు విరాళంగా నగదు అందించారు. కొయ్యూరు మండలం మర్రివాడ గ్రామంలో ప్రజలంతా సంకల్పించి రామాలయాన్ని నిర్మించతలపెట్టారు. ఇందుకు సహకరించాల్సిందిగా గ్రామస్తులు కోరగా మేం ఉన్నాం అంటూ టీడీపీ నాయకులైన ఎంవివి ప్రసాద్, అనిశెట్టి చిరంజీవి లు కలిసి గుడిలో టైల్స్ నిర్మించేందుకు సహాయపడి గ్రామస్తుల నిర్మించే గుడికి తోడ్పాటు కల్పించారు. దీంతో మర్రివాడ గ్రామస్తులు టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శివరామరాజు, అల్లూరి సంఘ అధ్యక్షురాలు శ్యామల వరలక్ష్మి, స్థానికులు కంకిపాటి బాబురావు, పొత్తురు అబ్బు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ ను కలిసిన మురళీకృష్ణంరాజు



**శంఖవరం జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు,మరియు ఎం ఎం ఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు మంగళవారం తాడేపల్లి లో జగన్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముదునూరి నరసాపురం పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితులు,ప్రజల తరుపున పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై జగన్ కి వివరించారు. ఈ సందర్భంగా ముదునూరి గోధులి న్యూస్ తో మాట్లాడుతూ అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనకు,నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన ను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, చంద్రబాబు ఏడాది పాలన లో కుట్రలు, కుతంత్రాలు,అక్రమ కేసులు బనాయింపు,ప్రజలను నిలువునా మోసం చేయడంతోనే సాగిందని,రాష్ట్ర ప్రజలు జగన్ అంటే నమ్మకం... చంద్రబాబు అంటే మోసం నిర్ణయానికి వచ్చారని ముదునూరి అన్నారు.

# పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలో అడ్మిషన్లు ప్రారంభించాలి

-రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల చొరవ తీసుకోవాలి..

-డిసిసి అధ్యక్షుడు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వరరెడ్డి డిమాండ్




**రాజమహేంద్రవరం జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** రాజమహేంద్రవరం సిటీ, రూరల్ నియోజకవర్గాల నుంచి ఏడు సార్లు శాసనసభ్యుడిగా గోరంట్ల బుచ్చియ్య చౌదరి ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం చాలా గ్రేట్ అని తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఆయన సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఇక్కడ ఎక్కువగా లేకపోయినప్పటికీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారన్నారు. ఇదే ఆయన ఎమ్మెల్యేగా పనిచేయడం ఆఖరి సారిగా తాను భావిస్తున్నానని అన్నారు. ది రాజమండ్రి ప్రెస్క్లబ్లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పుడు తాను చెప్పే పనులన్నీ చేస్తే ఆయన పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయానికి వెంటనే విసి, రిజిస్ట్రార్ను నియమించి అడ్మిషన్లు ప్రారంభించాలని, ఇప్పటికే జూన్ నెల 15వ తేదీ దాటిందని, హైదరాబాద్ పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయంలో ఉన్న కోర్సులన్నింటిని ఇక్కడ కూడా ప్రవేశపెట్టి వెంటనే విద్యాశాఖా మంత్రి నారా లోకేష్తో మాట్లాడి అడ్మిషన్లు ప్రారంభించేలా చేయాల్సిన బాధ్యత ఆయనపైనే ఉందన్నారు. పురపాలక శాఖా మంత్రితో మాట్లాడుతూ చెత్త నుంచి విద్యుత్ తయారు చేసే కేంద్రాన్ని తేవాలని, కడప, కర్నూలు కంటే ఆ ప్రాజెక్టు అవసరం గోదావరి నది తీరంలో ఉన్న రాజమహేంద్రవరం నగరానికి ఎక్కువగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు రూరల్లో స్థలం ఇచ్చి వెంటనే ప్రాజెక్టు పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. 2027లో జరిగే గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని నగరపాలకసంస్థకు వెంటనే ఎన్నికలు నిర్వహించేలా బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఆ క్రెడిట్ కూడా ఆయనకే దక్కుతుందన్నారు. బొమ్మూరు పాలిటెక్నిక్ కాలేజీ స్థలం లేదా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయానికి ఉన్న కొంత స్థలాన్ని సేకరిస్తే ప్రజల స్టేడియం కల నెరవేరే అవకాశం ఉంటుందన్నారు. 10 నుంచి 12 ఎకరాలు స్థలం ఇస్తే ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ స్టేడియం నిర్మించడానికి సిద్ధంగా ఉందని, ప్రజల కలను నెరవేర్చడానికి ఆయన చొరవ తీసుకోవాలని కోరారు. హుకుంపేటలో నిర్మాణంలో ఉన్న మురికి నీటి శుద్ధి కర్మాగారం పనులు కూడా త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. పిచ్చుకల్లంకను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని గోరంట్ల ఎమ్మెల్యే అయినప్పటి నుంచి చెబుతున్నారని, ఇప్పుడు పర్యాటక మంత్రిగా కందుల దుర్గేష్ ఉన్నారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే కార్యాచరణ చేయాలని, 2027లో గోదావరి పుష్కరాలకు వచ్చే యాత్రీకులు అక్కడికి వెళ్లి ఆనందంగా గడిపేలా చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. బొమ్మూరులో నిర్మాణం సైన్స్ సెంటర్ను వెంటనే ప్రారంభించాలని, వెంకటనగరం తూర్పు లంకల్లో సారా బట్టీలను పూర్తిగా తొలగించి విజయవాడ భవానీ ద్వీపం తరహాలో ఆ లంకలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. సమావేశంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్లా షరీఫ్, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు జేటీ రామారావు, పిసిసి కార్యదర్శిలు బెజవాడ రంగారావు, కిశోర్కుమార్ జైన్, బత్తిన చంద్రరావు తదితరులు పాల్గొన్నారు

# పాలస్తీనాకు సంఘీభావంగా వామపక్షాలు ప్రదర్శన



యుద్ధం వద్దు- శాంతి ముందు

వామపక్ష నేతలు తాటిపాక మధు

పవన్, చీకట్ల పిలుపు


**రాజమండ్రి, జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ చేపట్టిన మారణహోమాన్ని ఖండిస్తూ, వామపక్షాలు సిపిఐ సిపిఐఎం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలు రాజమండ్రి జాంపేట ఆజాద్ చౌక్ సెంటర్ వద్ద యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ ప్రపంచశాంతిని కాంక్షిస్తూ కార్యక్రమం చేపట్టారు. అంతక ముందు చర్చి సెంటర్, చేపల మార్కట్ మీదుగా ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, సిపిఐ (ఎం) జిల్లా నాయకులు బి పవన్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు చీకట్ల వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాద నినాదంతో ట్రంప్ ప్రపంచాన్ని తన గుప్పెట్లో పెట్టుకోవాలనే దురుద్దేశంతో ఈ యుద్ధాలకు కారణం అవుతున్నారని వారు మండిపడ్డారు. "గాజాలో జరిగిన దాడుల్లో ఇప్పటివరకు 55,000 మందికిపైగా పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోయారు. ఆసుపత్రులు, పాఠశాలలు, శరణార్థుల ఆశ్రయాలపై దాడి చేయడం మానవత్వానికి వ్యతిరేకం. ఇది ఒక రకంగా జాతి నిర్మూలనయే." ఇజ్రాయెల్ "ఫ్రీడమ్ ఫ్లోటిల్లా" అనే మానవతా సహాయక నౌకపై అంతర్జాతీయ జలాల్లో దాడి చేసిన ఘటనను కూడా వారు తీవ్రంగా ఖండించారు. వాలంటీర్లను వెంటనే విడుదల చేయాలని, గాజాకు సహాయం నిర్బంధం లేకుండా అందించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఇంత జరుగుతున్న ప్రపంచ శాంతి కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీ నోరు మెదగా పోవడం దుర్మార్గమన్నారు. భారత ప్రభుత్వం పాలస్తీనా పట్ల తన చారిత్రాత్మక మద్దతును మరిచి, ఇజ్రాయెల్ అక్రమ చర్యలపై నిశ్శబ్దంగా ఉండడం నిరాశ కలిగిస్తోందన్నారు. ఇజ్రాయెల్తో ఉన్న సైనిక-భద్రతా ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని, శాంతి చర్చలు జరిపి యుద్ధాన్ని ఆపే దిశగా ప్రపంచ దేశాలన్నీ ఏకం కావాలని డిమాండ్ చేశారు. యుద్ధం ఆపి, శాంతి నెలకొల్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కుండ్రపు రాంబాబు, నగర కార్యదర్శి వి కొండలరావు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి లావణ్య, %ష్ట్ర% సునీల్, సేపని రమణమ్మ, పి త్రిమూర్తులు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బి.పూర్ణిమరాజు, ఐ సుబ్రహ్మణ్యం, రాజా, ఎస్. ఎస్. మూర్తి, పడాల రామకృష్ణ, రామచంద్రరావు, రాంబాబు, సిపిఐఎంల్ రామినిడు శ్రీనివాస్ అప్పారావు రమణ గోవింద్ సీపీఐ నాయకులు టి నాగేశ్వరావు జట్ల సంఘం అధికారబడి దేముడు బాబు, వెంకట్రావు, నల్ల రామారావు రెడ్డి రమణ కొండ దుర్గమ్మ తదితరులు పాల్గున్నారు.

# గత ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల ఫలితాలే ఈ బలవన్మరణాలు - తెదేపా నేతలు



**చిలకలూరిపేట జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్ల గ్రామం మరియు నాదెండ్ల మండలంలోని తుబాడు గ్రామంలో ఇరువురు రైతులు సోమవారం బలవన్మరణానికి పాల్పడటానికి కారణం గత వైకాపా ప్రభుత్వం పాలించిన 5 సంవత్సరాలలో , వారు అవలంబించిన రైతు వ్యతిరేక విధానాలే కారణం అని తెలుగుదేశం పార్టీ నేతలు ఆరోపించారు. మాజీ మంత్రి విడదల రజిని మరియు వైకాపా నేతలు ఇటీవల కొద్ది కాలం నుండి శవ రాజకీయాలు మొదలు పెట్టారని, గత 5,6 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తూ, నష్టాల పాలై అప్పుల ఊబిలోకి కూరుకుపోయి, తప్పని పరిస్థితులలో ఆత్మహత్యకు పాల్పడిన రైతులకు ఏ విధంగా సాయం అందించి ఆదుకోవాలి అనే స్పృహ కోల్పోయి, కేవలం పబ్లిసిటీ స్టంట్ లో భాగంగా ఎవరూ చనిపోయిన రైతులను పరామర్శించలేదు, ఆదుకోలేదు అని అవాకులు, చవాకులు పెడుతుందని వారు తెలిపారు. ఇరువురు రైతుల ఆత్మహత్యల పట్ల మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తన సానుభూతిని వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియజేసారని, పార్టీ నేతలను తక్షణమే వెళ్లి మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన సాయాన్ని వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని, వారి ఆదేశాల మేరకు మృతుల కుటుంబ సభ్యులను పార్టీ నేతలు కలిసి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేయడం, ప్రభుత్వం ద్వారా అందాల్సిన సాయాన్ని వెంటనే అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు. చనిపోయిన కుటుంబాల వద్దకు వెళ్లి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో కూడా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడటం జరిగిందని, ప్రమాద భీమా ద్వారా 7.50 లక్షల సాయం ఒక్కో కుటుంబానికి అందించే విధంగా వారు విశాఖపట్నం నుండి వారు చర్యలు తీసుకుంటుంటే , దెయ్యాలు వేదాలు వల్లించినట్లు, శవాల దగ్గర కూడా రైతులను ఎవరూ ఆదుకునేవారు లేరని రజిని డ్రామాలు వేయడం దురదృష్టకరమని నేతలు తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులకు విత్తనాలను సకాలంలో అందించే విషయం నుండి ఇన్ పుట్ సబ్సిడీ అందించే విషయం వరకూ అన్ని విధాలుగా వైఫల్యం చెందారని, నాటి ప్రభుత్వ పాపాల ఫలితంగా అప్పుల పాలైన రైతులు తప్పని పరిస్థితుల్లో ఇప్పుడు బలవన్మరణానికి పాల్పడితే, మరణాలను కూడా రాజకీయం చేయాలి అని మాజీ మంత్రి అనుకోవడం కంటే దారుణం మరొకటి లేదని వారు తెలిపారు. ఇప్పటికైనా మాజీ మంత్రి తన డ్రామాలకు తెరదించాలని నేతలు హితవు పలికారు. ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల కుటుంబాలకు తెలుగుదేశం ప్రభుత్వం, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పూర్తి అండగా నిలబడి వారిని ఆదుకుంటారని నేతలు పునరుద్ఘాటించారు.సమావేశంలో నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా,నాదెండ్ల మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, పేట మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, ఎడ్లపాడు మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు,మాజీ ఎంపీపీ.కందిమళ్ళ రఘురామారావు.పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి,రైతు నాయకులు అంబటి సాంబాబు, దగ్గుమల్లి సాంబశివ రావు,మురకొండ మల్లి బాబు, పిల్లి కోటి తదితరులు ఉన్నారు.

# ప్రజాప్రతినిధులు, ప్రజానాయకులు రైతులను రక్షించాలి నల్లమడ రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహనరావు



**చిలకలూరిపేట జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** నల్లబర్లీ పొగాకు రైతుల పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది. చిలకలూరిపేట దగ్గర నాదెండ్ల ప్రాంతంలో పొగాకు ధర లేదని, ఇక పొగాకును అమ్మ లేమని, అమ్మినా ఖర్చులు కూడా రావని పొగాకును పొలంలో చిమ్మేస్తున్నారు. పొగాకు పొలంలో చిమ్మితే కనీసం ఎరువు గానైనా పనికి వస్తుంది గదా అని రైతు అంటున్నాడు నల్లమడ రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహనరావు పేర్కొన్నారు.

**జరిగిన నష్టానికి బాధ్యత ఎవరిది ?**

వేసిన పంటలకు గిట్టుబాటు ధర కొనుగోళ్లు లేక ఇదే ప్రాంతంలోమరొక ఇద్దరు రైతులు తమ ప్రాణాలను తీసుకున్నారు. వారి చావుకి బాధ్యత ఎవరిది ? రాష్ట్ర ప్రభుత్వం కంపెనీల చేత కొనిపిస్తానని బలంగా చెప్పింది. ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కంపెనీలతో మాట్లాడుతున్నారన్నారు. వారు కొనకపోతే ప్రభుత్వమే కొంటుందని వ్యవసాయ శాఖ మంత్రి చెప్పారు. 12000- 6,000 రెండు గ్రేడ్ ల రేట్లు ప్రకటించారు. కొనుగోలు చేయబోతున్నామన్నారు. మూడు నెలల నుంచి వాయిదాలు వేస్తుంది. ఐదో తారీకు నుండి కొనుగోలు ప్రారంభమన్నారు. మరలా పదో తారీకు నుండి కొనుగోలు ప్రారంభమన్నారు . మరలా 17ను మంత్రి వచ్చి ప్రారంభిస్తారు అన్నారు. ఇట్లా వాయిదాలు వేయటం తప్పితే ఆచరణలో మార్కె ఫెడ్ మార్కెట్లోకి రాలేదు. పొగాకును మార్కెట్ యార్డుల్లో కొనుగోలు చేసే ఏర్పాటు చురుకుగా జరుగుతున్నాయని మంత్రి పర్చూరు వస్తున్నారని, వచ్చి కొనుగోలు మొదలుపెడతారని పత్రిక ప్రకటనలు అయితే ఇచ్చారు . కానీ సాంకేతిక కారణాలు చెప్పి నేడు కూడా పొగాకు కొనుగోలు మొదలుపెట్టలేదు. రైతులు అష్ట కష్టాలు పడి అప్పులు చేసి పొగాకు పండిస్తే ఆ పొగాకును కొనుగోలు చేయాల్సిన కంపెనీలు నాణ్యమైన పొగాకు మాత్రమే తీసుకురమ్మని పొగాకు తిప్పి పంపుతున్నారు. ప్రభుత్వం కూడా ముందుకు రావడం లేదు. పొగాకు కంపెనీల చేత పొగాకు ఎట్టి పరిస్థితుల్లోనూ కొనిపిస్తామని ప్రజలకు ధైర్యం చెప్పిన ప్రభుత్వం కంపెనీలను ఏమీ చేయలేకపోతోంది. ప్రజలను నమ్మబలికిన ప్రభుత్వం కంపెనీలపై ఒత్తిడి తీసుకొచ్చి రైతులకు న్యాయమైన ధరతో కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టనప్పుడు, ప్రభుత్వం రంగంలోకి దిగాలి. గిట్టుబాటు ధర కల్పించి రైతులకు ధైర్యం కల్పించాలి. రైతులకు అన్యాయం జరగకుండా చూడాలి. రైతులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రజానాయకులు అందరూ కలిసి రైతులను రక్షించాలనీ నల్లమడ రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహనరావు ప్రభుత్వానికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు

# చంద్రబాబు,ప్రత్తిపాటి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన : మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కౌన్సిలర్లు





**చిలకలూరిపేట జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల కూటమి ప్రభుత్వం అమలు చేసిన "తల్లికి వందనం" పథకం పేద కుటుంబాలకు ఎంతో సహాయంగా నిలిచిందని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ప్రశంసించారు. ఈ పథకం విజయవంతంగా అమలు అవుతున్న నేపథ్యంలో, మంగళవారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలోని మైలవరపు గుండయ్య మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చిత్రపటాలకు షేక్ రఫాని, కౌన్సిలర్లు కలిసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ, "తల్లికి వందనం" పథకం ద్వారా ఇంకా ఎవరైనా లబ్ధిదారులు మిగిలి ఉన్నారా, రాని వాళ్ళు ఎవరైనా ఉంటే సచివాలయం సిబ్బంది ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. ఈ పథకం ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి ఆర్థికంగా చేయూత లభించిందని, ఇది ప్రజలకు ఒక గొప్ప వరమని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని అనేక కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్లు కూడా పథకం ప్రాముఖ్యతను వివరించి, కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, కనుమర్లపూడి తిరుమల, నసీమ బేగం, కునాలా ప్రమిల, రాయని హరిత తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూముల ఆన్లైన్ నమోదుకు చర్యలు





జిల్లా దేవాదాయ శాఖ అధికారిణి (డిఇఓ) సుధారాణి

**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** జిల్లావ్యాప్తంగా దేవాలయాల భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా దేవాదాయ శాఖ అధికారిణి కేఎల్ సుధారాణి తెలిపారు. అల్లూరి జిల్లా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ డి ఉమాదేవి, జూనియర్ అసిస్టెంట్ చంద్రతేజలతో కలిసి డీఈవో సుధారాణి మండలంలో పర్యటించి వివిధ దేవాలయాల ఆధీనంలో ఉన్న భూములను పరిశీలించారు. ముఖ్యంగా మండల కేంద్రంలో గల కొయ్యూరు మల్లికార్జున స్వామి ఆలయం, కొయ్యూరు గంగాలమ్మ తల్లి ఆలయం, రాజేంద్రపాలెం బూరుగులమ్మ తల్లి ఆలయం, పెదమాకవరం బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయంతోపాటు కొయ్యూరు రామాలయం పేరిట ఉన్న భూములు ఎక్కడ ఉన్నవి ఎంత విస్తీర్ణంలో ఉన్నవి పరిశీలించారు. ప్రస్తుతం ఆ భూముల సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి దేవాలయాలకు సంబంధించిన భూములు వెబ్ ల్యాండ్ నమోదు విషయమై అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికీ ఆన్లైన్లో నమోదు కాని దేవాలయ భూములు ఏమైనా ఉంటే వాటిని వెబ్లాండ్లో నమోదు చేయించాల్సిందిగా తాసిల్దారును కోరారు. అలాగే మండలంలో గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మంజూరైన దేవాలయాల నిర్మాణాలను ఆమె పరిశీలించారు. కాకరపాడు లో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా నిలిచిపోయిన వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. నిమ్మలపాలెంలో నిర్మిస్తున్న రామాలయ నిర్మాణ పనులను పరిశీలించి ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. నిర్మాణాలు పూర్తయి ఇంజనీరింగ్ ఎస్టిమేట్ పూర్తయిన ఆలయాలకు విడుదల చేయాల్సిన చెల్లింపులకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, ఎస్ఎస్ఎఫ్ జిల్లా సాంస్కృతిక విభాగ్ ప్రతినిధి కొండబాబు, బిజెపి జిల్లా నేత చక్రరావు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి డి.పద్మరాజు, కొయ్యూరు సర్పంచ్ బాలరాజు,గిరిజన పూజారులు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, పి సత్యనారాయణ స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లుల సంతోషంతో జగన్ కు నిద్ర కరువైంది : ప్రత్తిపాటి

చంద్రబాబు ప్రతిహామీ నిజాయితీగా అమలుచేస్తాడని జగన్ ఊహించలేదు

లోకేశ్ ఛాలెంజ్ పై నోరుమెదపని జగన్, వైసీపీనేతలకు తల్లికి వందనంపై మాట్లాడే హక్కులేదు

2019-24లో అమ్మలకు రూ.26వేల కోట్లు ఎగనామం పెట్టింది జగన్ కాదా?

మాటప్రకారం ఐదేళ్లలో రూ.50వేలకోట్లు ఇవ్వాల్సిన జగన్.. 23వేలకోట్లే ఇచ్చి చేతులు దులుపుకున్నాడు

**చిలకలూరిపేట జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** తల్లికి వందనం అమలుతో జగన్ కు కంటిమీద కునుకు కరువైంది. తన ఊహాకు అందని విధంగా చంద్రబాబు ప్రతి హామీని పక్కాప్రణాళికతో, నిజాయితీతో అమలుచేస్తుండటం జగన్ కు మింగుడుపడటం లేదు. ఆ అక్కసుతోనే తన నీలిమీడియా, వైసీపీనేతలతో కూటమిప్రభుత్వంపై, మంత్రి లోకేశ్ పై విషప్రచారం చేస్తూ, ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు. తల్లులు సంతోషాన్ని, విద్యార్థుల జీవితాలు బాగుపడటాన్ని జీర్ణించుకోలేని భిన్న మనస్తత్వం జగన్ ది. తన విపరీత... వింత మనస్తత్వం తనకే ప్రమాదకరమని జగన్ గ్రహిస్తే మంచిది.

**ఇస్తానన్నది ఎంత.. ఇచ్చింది ఎంత జగన్?**

ఎన్నికలకు ముందు చదువుకునే ప్రతి విద్యార్థికి ఏటా రూ.15వేలు ఇస్తానని చెప్పిన జగన్, అధికారంలోకి వచ్చాక పిల్లలకు కాదు తల్లులకే అమ్మఒడి అనిచెప్పి మాటమార్చింది నిజం కాదా? తాను, తన భార్య భారతిరెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం 2019-24 మధ్య ఏటా రూ.10వేలకోట్ల చొప్పున 50వేలకోట్లు జగన్ విద్యార్థులకు ఇవ్వాలి. కానీ తల్లులకు ఇచ్చే నెపంతో కేవలం 23,877కోట్లు మాత్రమే చెల్లించి, రూ.26వేలకోట్లు ఎగ్గొట్టాడు. సొమ్ములో కోత పెట్టడంతో పాటు, తలాతోక లేని నిబంధనలతో నిజమైన అర్హులకు కూడా అన్యాయం చేశాడు. తన హాయాంలో జగన్ 42లక్షల మంది విద్యార్థులకు అమ్మఒడి ఇస్తే, నేడు కూటమి ప్రభుత్వం 67.27లక్షలకు ఇవ్వడం చరిత్రలో నిలిచిపోతుంది. లోకేశ్ ఛాలెంజ్ పై నోరుమెదపని వారికి తల్లికి వందనంపై మాట్లాడే హక్కులేదు తమలాగే అందరూ అవినీతి చేస్తారు..అప్పనంగా ప్రజలసొమ్ము దిగమింగుతారన్న భ్రమల్లో జగన్, ఆయన పార్టీ నేతలున్నారు. తల్లికి వందనం నిధులు లోకేశ్ జేబులోకి వెళు తున్నాయంటూ నిరాధార ఆరోపణలతో బురదజల్లే ప్రయత్నం చేశారు. "జగన్ హాయాంలో కూడా 15వేలకు బదులు రూ.13వేలే ఇచ్చారు... మిగిలింది ఆయన తన జేబులో వేసుకున్నాడా.. చెప్పండి" అని లోకేశ్ పశ్నిస్తే వైసీపీనేతలు స్పందించలేదు.తల్లిదండ్రులు లేని పిల్లలకు సంరక్షకుల ఖాతాల్లో నిధులు జమచేయడం, వారుకూడా లేని వారికి ప్రభుత్వాధికారుల ఖాతాల్లో వేసి, విద్యార్థులకు నిధులు అందిస్తుంటే, జగన్ కు



కనిపించడం లేదా? కొత్తబిచ్చగాడు పొద్దు ఎరుగడన్నట్లు వినూత్నంగా విద్యార్థులకు మేలుచేస్తున్న చంద్రబాబుప్రభుత్వ పనితీరు జగన్ కు మింగుడుపడటం లేదు. అందుకే తన నీలిమీడియాలో విషప్రచారం చేయిస్తూ ప్రజల్లో ఆందోళనలు రేకెత్తిస్తున్నాడు. తన తల్లిని గౌరవించని జగన్..తల్లికి వందనంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు. విద్యార్థులు తినే చిక్కీలు, కందిపప్పు, కోడిగుడ్ల సరఫరాలో కూడా కమీషన్లు మింగేసిన అవినీతిపరులు జగన్... వైసీపీనేతలు." అని ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# జగన్ అత్యాశ, అహంకారమే వైసీపీ కార్యకర్తల ప్రాణాల మీదకు తెచ్చింది : ప్రత్తిపాటి

వైనాట్ 175 అంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించిన జగన్, అమాయకుల్లో ఆశలు రేపి, వారి చావులకు కారకుడయ్యాడు

నాగమల్లేశ్వరరావుని టీడీపీ వేధించడం, జగన్..వైసీపీ బూటకపు ప్రచారం మాత్రమే.


**చిలకలూరిపేట జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** తాను సాగించిన విధ్వంస, వినాశకర పాలనపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని తెలిసీ, వాస్తవాలు దాచి సొంత కార్యకర్తలు.. అభిమానుల చావులకు పరోక్షంగా జగనే కారకుడయ్యాడు. వైనాట్ 175 అంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించి, వారిలో లేనిపోని ఆశలు రేకెత్తించాడు. కచ్చితంగా గెలుపు మనదే అంటూ వారిని ఆశపల్లకీలో ఊరేగించి, బెట్టింగ్ లు, పందేలకు పాల్పడేట్టు ఉసిగొలిపాడు. ప్రజాస్వామ్యంలో పరామర్శలకు ఒక విలువ ఉంది. కానీ జగన్ కుట్ర రాజకీయాలే లక్ష్యంగా శవాలతో రాజకీయం చేస్తున్నాడు. అసెంబ్లీకి వచ్చి ప్రజాసమస్యలపై గొంతెత్తి... పాలకపక్షానికి నిర్మాణాత్మక సూచనలు సలహాలు ఇవ్వడం జగన్ కు చేతగాదు. కానీ ప్యాలెస్



లలో ఉంటూ...వారాంతాల్లో రాష్ట్రంలో రాక్షస రాజకీయం చేయడానికి మాత్రం వెంపర్లాడుతుంటాడు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో మరణించిన వైసీపీ కార్యకర్త నాగమల్లేశ్వరరావు పలుకేసుల్లో నిందితుడు. అలాంటి 33 మందిని గత ఎన్నికల వేళ పోలీసులు ముందస్తు జాగ్రత్తచర్యల్లో భాగంగా అదుపులోకి తీసుకున్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం పోలీసులు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటే, దానికి తెలుగుదేశానికి ఏం సంబంధం? అప్పుడు అధికారంలో ఉన్న జగన్... అంబటి రాంబాబు నాగమల్లేశ్వరరావుసహా ఇతరుల్ని ఎందుకు విడిపించలేదు? నాగమల్లేశ్వరావుని టీడీపీ వేధించింది అనడం జగన్.. వైసీపీ బూటకపు ప్రచారం మాత్రమే. తెనాలిలో గంజాయి బ్యాచ్ ను పరామర్శించడం.. పొదిలిలో రౌడీమూకలతో మహిళలపై దాడులు చేయించడం.. ఇప్పుడు నాగమల్లేశ్వరరావు విగ్రహావిష్కరణ పేరుతో ప్రశాంతమైన సత్తెనపల్లిలో అందోళనలు రేపే ప్రయత్నం.. ఇవన్నీ జగన్ కుట్ర రాజకీయాల్లో భాగమే. అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతమైతే చంద్రబాబుకు, కూటమిప్రభుత్వానికి మంచిపేరు వచ్చి, జాతీయ స్థాయిలో రాష్ట్రప్రతిష్ఠ పెరుగుతుందన్న ఈర్ష్యతోనే జగన్ సత్తెనపల్లి కేంద్రంగా శవ రాజకీయాలకు సిద్ధమయ్యాడు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యా వ్యవస్థలో సమూల మార్పులు



- ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం సిఫార్సు లేఖలిచ్చే పరిస్థితి రావాలన్నది ధ్యేయం
- పాలకుల బొమ్మలు లేకుండా నాణ్యమైన కిట్లు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్ల పంపిణీ

**రాజమహేంద్రవరం జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** ఉడుకుడిగా ఉంది ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే విధంగా విద్యావవ్యస్థలో సమూల మార్పులకు మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు (వాసు) చెప్పారు. స్థానిక ప్రకాశం నగర్లోని సుంకర భాస్కర రావు నగర పాలక ఉన్నత పాఠశాల (గాంధీపురం -2) లో టీడీపీ నాయకులు వర్రే శ్రీనివాస్, కాశి నవీన్ కుమార్ తదితరులతో కలిసి పాఠశాలలోని విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్ ఆయన పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రయివేటు పాఠశాలల్లో సీట్లకు సిఫార్సు లేఖల కోసం తల్లిదండ్రులు వస్తూ ఉంటారని గుర్తుచేసారు. అయితే వచ్చే రెండు మూడేళ్ళలో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా సీటు కోసం సిఫార్సు చేయమని తమ దగ్గరకు లేఖల కోసం వచ్చేలా విద్యావ్యవస్థలో మార్పులు రాబోతున్నాయని అన్నారు. ఆ దిశగా మంత్రి లోకేష్ మార్పులు తెస్తున్నారని ఆయన అన్నారు. గతంలో ఇచ్చిన విద్యాకిట్లకు ఇప్పటికీ ఎంతో తేడా ఉందని ఎమ్మెల్యే వాసు చెబుతూ, గతంలో జగనన్న బొమ్మలు ఉండేవని, ఇప్పుడు పాలకుల బొమ్మలు కాకుండా రాష్ట్రపతిగా చేసిన ఉపాధ్యాయుడైన డా సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో ఆయన బొమ్మ వేసి కిట్లు ఇప్పుడు ఇస్తున్నామని అన్నారు. గతంలో యూనిఫారంలు, బ్యాగులు ఏమాత్రం నాణ్యత లేకుండా ఉండేవని, ఇప్పుడు అత్యంత నాణ్యత గల బ్యాగులు, యూనిఫారంలు ఇస్తున్నామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఇక ఇప్పటివరకు పాఠశాల స్థాయిలోనే మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తే, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం ఉంటేనే బాగా చదువుతారని భావించి జూనియర్ కాలేజీల్లో కూడా మధ్యాహ్నం భోజన పథకం మంత్రి లోకేష్ ప్రవేశపెట్టినట్లు ఆయన చెప్పారు. గతంలో జగనన్న గోరుముద్ద వంటి పేర్లతో పథకాలు పెడితే, కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ పేరుతొ మధ్యాహ్నం భోజన పథకాన్ని అందుబాటులోకి తెచ్చిందని ఎమ్మెల్యే వాసు హర్షద్వానాల మధ్య చెప్పారు. డొక్కా సీతమ్మ ఓపిక ఉన్నంతకాలం ఎవరు ఆకలితో వచ్చిన లేదనకుండా కాదనకుండా కడుపునిండా భోజనం పెట్టి పంపించిన డొక్కా సీతమ్మ దాతృత్వాన్ని గుర్తించి ఆనాటి బ్రిటిష ప్రభుత్వం ప్రశంసించిందని అటువంటి మహనీయురాలి గురించి విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశ్యంతో ఈ పేరు పెట్టినట్లు ఆయన చెబుతూ ఇదీ కూటమి ప్రభుత్వ విశాలమైన ఆలోచనకు నిదర్శనమన్నారు. ఇక ఇన్నాళ్లూ భయపడుతూ వస్తున్న బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ ల పని కూడా పడుతున్నామని, ఇప్పటికే చాలామందిని గుర్తించామని, ఇంకా ఎవరైనా ఉంటె తమ దృష్టికి తీసుకొస్తే చర్యలు చేపడతామని, భయం లేకుండా స్వేచ్ఛగా జీవించే పరిస్థితులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన చెప్పారు. ఏవైనా తేడా వస్తే గతంలో ప్రశ్నించడానికి భయపడే పరిస్థితులు ఉండేవని ఇప్పుడు అలాంటిదేమీ ఉండదని, ఏ సమస్య వచ్చినా మీ శాసనసభ్యునిగా నేను ఉన్నానని అలాగే పైన ఒక పక్క ముఖ్యమంత్రి చందరాబు, మరోపక్క డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఇంకోపక్క మంత్రి లోకేష్ కూడా ప్రజల కోసమే అనుక్షణం ఆలోచిస్తూ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే వాసు చెప్పారు. అనంతరం పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. అలాగే విద్యార్థుల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేసి రుచి చూసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అంకం రెడ్డి జమీలు జన్మదిన వేడుకలు

నిర్వహిస్తున్న అభిమానులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో అంకం రెడ్డి జమీలు జన్మదిన వేడుకలు జూన్ 18 బుధవారం నిర్వహించడానికి ఆయన అభిమానులు సన్నాహాలు చేస్తున్నారు నాతవరం మండల కేంద్రంలో గల క్రీస్తు శేషులు అంకం రెడ్డి జమ్మిలు విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఈ సందర్భంగా నాతవరం గ్రామ వార్డు సచివాలయం వద్ద మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని గ్రామ ప్రజలు అభిమానులు ఈ మెడికల్ క్యాంప్ ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

# తాడేపల్లి లో జగన్ ని కలసిన మురళీ రాజు



**జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు గౌ శ్రీ వై ఎస్ జగన్ మోహన రెడ్డి ని తాడేపల్లి వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసిన మురళీ కృష్ణం రాజు జగన్ ని కలసి నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ పలు విషయాలపై చర్చించిన నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం ఎం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీ కృష్ణం రాజు

# ఒక యువతికి అన్యాయం జరిగితే న్యాయం చేయమని అడగకూడదా

ప్రశ్నిస్తే ఇష్టం వచ్చినట్లు మాట్లాడ్డం శోచనీయం

అధికారం ఎవరికీ శాశ్వతం కాదని గుర్తించి నడుచుకోండి

లిపదవులు వస్తాయ్, పోతాయ్ .. చేసిన అభివృద్ధే నిలుస్తుంది

పుష్కరాల అభివృద్ధిపై సమావేశంలో పిలవకుండా ఎలా వస్తారు

టిడిపి నేతల విమర్శలకు వైసిపి నాయకులు ఆదినారాయణ, సాగర్ కౌంటర్






**రాజమహేంద్రవరం ,జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** అఖండ భూమిబీ రాజమండ్రిని ఎన్నో రకాలుగా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అభివృద్ధి చేస్తే, వాటిని ప్రస్తుత ఎమ్మెల్యే కొనసాగించడం మానేసి విమర్శలు చేయడం, నిందలు మోపడం తగదని వైసిపి నాయకులు సప్పా ఆదినారాయణ, పులి సాగర్ విమర్శించారు.ఇంతవరకు రాజమండ్రికి ప్రాతినిధ్యం వహించిన ప్రజా ప్రతినిధులందరూ తమ తమ స్థాయిల్లో అభివృద్ధి చేసారని, ఒకరి తర్వాత ఒకరు అభివృద్ధిని కొనసాగిస్తూ వచ్చారని వారు పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే అందుకు విరుద్ధంగా వ్యవహరించడం, భరత్ రాజమండ్రిని నాశనం చేసేశారని అనుయాయుల ద్వారా చెప్పించడం దారుణమని వారు పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఇటీవల తెలుగుదేశం నాయకులు చేసిన విమర్శలకు వైసీపీ నేతలు కౌంటర్ ఇచ్చారు. రాజమండ్రి ఎమ్మెల్యే అనుచరుడు సత్యదేవ్ అనే వ్యక్తి, ఎస్సీ మైనర్ బాలికను మాయ మాటలతో లోబర్చుకుని గర్భవతిని చేయడమే కాకుండా 2024 డిసెంబర్లో ధవళేశ్వరంలోని ఒక ఆస్పత్రిలో ఆ బాలికకు 8వ నెలలో సిజేరియన్ చేసి బిడ్డను బయటకు తీయించి, ఆక్సిజన్ ఇవ్వకుండా బతికున్న శిశువును చంపేస్తే ఏం చర్యలు తీసుకున్నారని ఆదినారాయణ ప్రశ్నించారు. ఒక పసి బిడ్డను చంపే హక్కు ఎవరిచ్చారని, చట్ట పరంగా ఇది పెద్ద నేరం కాదా అని ఆయన నిలదీశారు. తనకు న్యాయం చేయాలని ఆ యువతి, ఆమె కుటుంబం తిరుగుతున్నా కేసు నమోదు చేయలేదని, చివరకు కలెక్టర్కి ఫిర్యాదు చేయడంతో పోలీసులు నిందితుడిని పిలిపించి పెళ్లి చేసుకోవాలని అతడికి వారం టైమిచ్చినప్పటికీ ఏ స్పందనా లేకపోవడంతో న్యాయం చేయమని కోరుతూ ఆ కుటుంబం మాజీ ఎంపీ భరత్ దగ్గరకు వచ్చిందని ఆదినారాయణ వివరించారు. సామాన్యులకు ఈ ప్రభుత్వంలో న్యాయం జరగడం లేదని, తగిన న్యాయం చేయాలని భరత్ డిమాండ్ చేస్తే తప్పా అని ఆయన అడిగారు. గతంలో ఇప్పుడు ఈ యువతికి అన్యాయం జరిగిన విషయం తెల్సిన వెంటనే ఇద్దరికీ పెళ్లి చేసి ఉంటె కేసుల దాకా వెళ్లడం, విమర్శలు ఎదుర్కోవడం ఉండేది కాదు కదా అని ఆయన అన్నారు. అధికారంలో ఉండికూడా చేయలేకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ఇక అభివృద్ధికి సంబంధించి పుష్కరాల రేవు, దేవీచౌక్ లో వేసిన రాళ్ళూ కుంగిపోతే భరత్ ని నిందించడం శోచనీయమని వారు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిగా చెప్పి, రోడ్డు వేయించడం వరకు భరత్ బాధ్యత ఒకవేళ తేడాలుంటే మీరు అధికారంలోకి వచ్చారు కనుక కాంట్రాక్టర్, అధికారులను పిలిచి వివరణ కోరడం చర్యలు తీసుకోవడం చేయాలి తప్ప భరత్ పై అబాండాలు వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఒకరి హయాంలో చేసిన అభివృద్ధిని తర్వాత వచ్చినవాళ్లు కొనసాగిస్తూ వెళ్ళాలి, కొత్తవి కూడా చేసుకోవాలి కానీ, మనకు పేరు రావాలంటే గతంలో చేసిన వాటిని మధ్యలో ఆపేయడం, నిర్వహణ సరిగ్గా చేయకుండా చేయడం దారుణమని అన్నారు. ఇలాంటి విధానం వలన రాజమండ్రి ఎలా అభివృద్ధి అవుతుందని వారు పేర్కొన్నారు. పరిసర ప్రాంతాల నుంచి వచ్చినవాళ్లు రాజమండ్రి ఇంతలా మారిందా అనేవిధంగా భరత్ అభివృద్ధి చేసారు కనుకే చెప్పుకుంటున్నామని అన్నారు. చెత్తపన్ను వసూలు చేసారని విమర్శించి తీసెయ్యడం బానే ఉందికానీ రాజమండ్రిలో ఎక్కడబడితే అక్కడ చెత్తతో దారుణంగా తయారైన విషయం కూడా గుర్తించాలి కూడా అని అన్నారు. గతంలో జరిగిన పుష్కరాల్లో అందరిని పిలిచి చర్చించి నిర్ణయాలు తీసుకుని అమలు చేసారని , ఇప్పుడు కూడా అలా చేయాలన్నారు. కొందరిని పిలిచి , కొందరిని వదిలేస్తే ఎలాగని అన్నారు. పిలవకుండా భరత్ ఎలా వస్తారని, మీ ఆధ్వర్యంలో జరిగిన మీటింగ్ కనుక పిలవలేదు, పిలిస్తే వచ్చేవారు కదా, గతంలో జరిగిన ఓ మీటింగ్ కి పిలిస్తే వెళ్లారు కదా, ఇపుడు మీరు పిలవలేదు అందుకే రాలేదు అని అదినారాయణ పేర్కొన్నారు. ఏది బడితే అది మాట్లేదేయవచ్చు, బురద జల్లెయవచ్చు అనుకుంటే ఎలాగన్నారు. వాలంటీర్స్ వింగ్ అధ్యక్షురాలు అనంత లక్ష్మి మాట్లాడుతూ ఒక దళిత అమ్మాయికి అన్యాయం జరిగితే, అదికూడా ఆమె వచ్చి తన బాధను చెప్పుకుంటే, అండగా నిలబడి న్యాయం జరిగేలా చూస్తానని భరత్ చెబితే తప్పేమిటని ప్రశ్నించారు. అన్యాయం చేసిన వ్యక్తితో పెళ్లి జరిపించమని సదరు యువతి కోరుకుందని, అదే నెరవేర్చమని అంటున్నాం తప్ప శిక్ష వేసేయాలి, అతడిని జైల్లో పెట్టాలని అనడం లేదే అని ఆమె పేర్కొన్నారు. అధికారంలో ఉండగా అభివృద్ధి చేసి చూపించడమే కాకుండా ఇప్పుడు ప్రతిపక్షంలో కూడా ప్రజలకు ఎక్కడైనా అన్యాయం జరిగితే అండగా నిలబడే నాయకుడిగా భరత్ ఉన్నారని ఆమె పేర్కొన్నారు. ప్రతిపక్షంగా మీ తప్పులను ఎత్తిచూపినందుకు సరిదిద్దుకోవాలె గానీ, వ్యక్తిగతంగా దూషించడం, బురదజల్లడం సమంజసం కాదని అన్నారు. పులి సాగర్ మాట్లాడుతూ ఒక దళిత యువతికి అన్యాయం జరిగిందని అడుగుతుంటే న్యాయం చేయకపోవడం దారుణమన్నారు. మీ భద్రత మా బాధ్యత అంటూ ఊరంతా ఫ్లెక్సీలు పెట్టారు తప్ప ఆచరణలో చూపిస్తున్నారా అని ప్రశ్నించారు. అన్యాయానికి గురైన దళిత యువతికి ఏరకమైన భద్రత కల్పించారని ఆయన ప్రశ్నించారు. తప్పు చేసినవారిని సస్పెండ్ చేస్తామని గొప్పగా చెబుతున్నారని, అయితే అదే వ్యక్తికీ బర్త్ డే పార్టీ జరిపించడం ఏమిటని ప్రశ్నించారు. గంజాయి కేసులో ఉన్న వ్యక్తిని సస్పెన్షన్ చేయడం అంటే ఇదేనా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరగాటి దుర్గ, సోషల్ మీడియా అధ్యక్షులు రేగుళ్ల నాని, వార్డ్ ఇంచార్జ్ మునీశ్వర్, వైసీపీ నేతలు అనురాధ, కృష్ణవేణి, శ్యామ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రౌతులపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొదుతున్న దాబ్బాది సార్లంక రోగులును పరామర్శించిన

ఎమ్మెల్యే సత్యప్రభ రాజా



**జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై రౌతులపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 46 మంది రోగులను ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా పరామర్శించారు ఒక వేడుకలలో పాల్గొన్న దబ్బాది, సార్లంక గ్రామాలకు చెందిన కుటుంబాలు వాంతులు విరోచనాలతో తీవ్ర అస్వస్థకు గురయ్యారు సమాచారం అందుకున్న ఎమ్మెల్యే సత్య ప్రభ వైద్యులతో మాట్లాడి వారికి నాణ్యమైన వైద్య సేవ అందించాలని ఆదేశాలు చేశారు అధికారులందరినీ అప్రమత్తం చేసి నిరంతరం పర్యవేక్షించారు ఈరోజు రౌతులపూడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు ఎన్డీఏ కూటమి శ్రేణులతో కలిసి వెళ్లి వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు రోగులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు వైద్య సిబ్బందికి మరి ఇతర అధికారులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై ఎమ్మెల్యే తగిన సూచనలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలుషిత ఆహారం తిన్న ప్రతి ఒక్కరు కూడా ప్రస్తుతం కోరుకుంటున్నారని అన్నారు ఒక వృద్ధురాలు మాత్రం దురదృష్టవశాత్తు మరణించింది అని అన్నారు. రోగులకు మెరిగిన వైద్యము అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేసామని, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి తన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని ఎమ్మెల్యే మీడియా పరంగా తెలియజేశారు

## శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారికి విశేష అభిషేకం

శ్రీశైల దేవస్థానం లోక కల్యాణం కోసం దేవస్థానం మరియు షష్టిని పురస్కరించుకుని ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.



**శ్రీశైలం జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (నిర్మాల సేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ,. వ్యాపార వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పరులు పక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శక్తిబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిపి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ ఐరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిష్టీకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం

లోకకల్యాణం కోసం దేవస్థానం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది.



**శ్రీశైలం జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలు వీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు, భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి వయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూలతో సలగ్రహ అంష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి, అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిణోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

### మహాలక్ష్మమ్మ జాతర సందర్భంగా

## అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



**యానం జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** యానం మహాలక్ష్మమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులు, యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలను చల్లగా చూస్తూ అంటు వ్యాధులను నుండి కాపాడుతూ,పంటలను పచ్చగా ఉండేలా చేస్తూ,ఊరిని భూత ప్రేతాలనుండి కాపాడుతూ ఊరి పొలిమేరలలో ఎల్లప్పుడూ కాపు కాస్తూ ఉండే దేవత మహలక్ష్మమ్మ అని ఈ సందర్భంగా తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమంలో పాఠశాలలుసుగా ఒక భాగమని ప్రభుత్వ ఆలోచన





**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** ప్రతి ప్రభుత్వ పాఠశాల స్వచ్ఛ పాఠశాలగా ఉండాలి భీంగల్ మండల విద్యాశాఖ అధికారి డి స్వామి ఈరోజు భీంగల్ మండలము లోని అన్ని ప్రభుత్వ పాఠశాల లప్రధానోపాధ్యాయులకు మరియు స్కావెంజర్ లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో %వీజూ% డి స్వామి మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు టాయిలెట్స్, తరగతి గదులు,కిచెన్ వంటి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని వర్షకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అవగాహనా కలిగి ఉండాలని సూచించారు, ప్రభుత్వ ఉద్యోగులు తమ తమ పాఠశాలల్ని బాధ్యతగా తీసుకొని విధులు నిర్వహించాలని ప్రజలు కోరుకుంటున్నారు టైం పాటించాలని డ్యూటీ సక్రమంగా చేసినప్పుడే పిల్లల భవిష్యత్తు ఉంటుందని పిల్లల తల్లిదండ్రులు చెప్పడం జరిగింది ఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వహిస్తే ప్రైవేట్ స్కూళ్లలో డబ్బులు ఖర్చు పెట్టి పిల్లలని పంపించే అవసరం మాకు ఉండదని పిల్లల తల్లిదండ్రుల వాదన అధికారులు 10 రోజులకు ఒకసారి పాఠశాలల్ని సందర్శించి చూడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు ఈకార్యక్రమం లో %+ఎవీ% లు శ్రీనివాస్ రెడ్డి, కరుణకర్,ఎడ్ల శేఖర్,రాస శ్రీనివాస్, అన్ని పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు మరియు అన్ని పాఠశాల ల స్కావెంజర్ లు సంబంధిత గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఎన్నికైన పంచాయితీ రాజ్, గ్రామీణభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను బిజెపి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మంగళవారం తెలంగాణ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్మూర్ నియోజకవర్గంలో పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, సమస్యలను పరిష్కరించాలని కోరడంతో మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారని, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, పాఠశాలలు నిర్మాణం చేయాలని, త్వరలో జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలో పర్యటన చేయాలని మంత్రి సీతక్కను కోరినట్లు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తెలిపారు.

## ఒకే రోజు ఇద్దరు రైతులు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారు

రైతుల ఆత్మహత్యలను ప్రభుత్వ హత్యలుగా భావిస్తున్నాం!

మాజీ మంత్రి విడదల రజిని



**చిలకలూరిపేట జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్లకు చెందిన ఆదినారాయణ,తూబాడుకు చెందిన చిరుబోయిన గోపాలరావు పొలంలోనే పురుగులు మందు తాగి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతులు ఆదినారాయణ,గోపాలరావుల భౌతికకాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి విడదల రజిని ఈ సందర్భంగా మాజీ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలో ఒకే రోజు ఇద్దరు రైతులుఆత్మహత్యచేసుకున్నారు,ప్రభుత్వం చేతకానితనం వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు,రైతులు పండించిన ఏ పంటకు కనీసం గిట్టుబాటు ధర ఈ ప్రభుత్వం కల్పించలేకపోయింది,

**రైతుల ఆత్మహత్యలను ప్రభుత్వ హత్యలుగా భావిస్తున్నాం..**

మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి గుంటూరు మిర్చి యార్డుకి వెళ్లి మిర్చికు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు మరియు పొదిలి వెళ్లి గిట్టుబాటు ధర లేకపోవడంతో ఇబ్బంది పడుతున్న పొగాకు రైతుల బాధను చూశారు, ప్రభుత్వం అన్ని విధాల విఫలం అయిపోయింది,ప్రజా సమస్యలన్నిటిని గాలికి వదిలేసి కేవలం రెడ్ బుక్ పైనే దృష్టి పెట్టింది ఈ ప్రభుత్వం..ఈ ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది...రాష్ట్రంలో రోజురోజుకీ మహిళలపై దాడులు అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి,సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నియోజకవర్గంలో అప్పు తీర్చలేదని ఓ మహిళను చెట్టు కట్టేయడం దారుణం, మహిళల పైన లైంగిక దాడులు దాడులు హత్యలు పెరిగిపోయాయి చివరకు మహిళల డెడ్ బాడిలు కూడా కనిపించిన పరిస్థితి ఉందని ఆమె అన్నారు.

## నందీశ్వరస్వామికి విశేషపూజ

శ్రీశైల దేవస్థానంలోక కల్యాణం కోసం ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది.





**శ్రీశైలం జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీ సేవగా ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా నిజాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా. ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు పంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత సందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఎలోదకాలతో, హరిద్రోవకం కుంకుమోదకం, గంధోదకం, భహ్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం. సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత. సందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత సందీశ్వరస్వామివారికి నూతనవిస్త్ర సమర్పణ విశేషపుష్పార్చనలను వేస్తారు. అనంతరం నానిబెట్టిన శనగలను సందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

## యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో 18 రోజులుగా మత్తు వైద్యులు లేక నిలిచిన శస్త్ర చికిత్సలు



**యానం జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి పేరుకే 100 పడకల ఆసుపత్రి కానీ ఇక్కడ సౌకర్యాలు నిల్, స్పెషలిస్టు మత్తు వైద్యులు నిల్, సిబ్బంది ఫుల్. ఒక చేతగాని డిప్యూటీ డైరెక్టర్ వల్ల రోగులకు అరకొర వైద్యం అందిస్తున్నారని, ఆస్పత్రిలో పనిచేసే కాంట్రాక్టు వైద్యులకు సుమారు లక్ష రూపాయలు జీతం పుదుచ్చేరి ప్రభుత్వం ఇస్తున్నా వైద్యులు సమయపాలన పాటించకుండా ఇష్టాను రాజ్యంగా వచ్చి- వెళ తున్నారని డిప్యూటీ డైరెక్టర్ రవిశంకర్ కు ప్రజలు- రోగులు ఫిర్యాదులు చేస్తున్నా నిమ్మకు- నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న చేతగాని అధికారి రవిశంకర్ అని

**వాపోతున్న ప్రజలు- రోగులు...**

యానాం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సుమారు 18 రోజులుగా మత్తు-వైద్యులు లేకపోవడం వల్ల శస్త్రచికిత్సలు కుటుంబ నియంత్రణ, ప్రసూతి,24 గంటల నొప్పి,హెర్నియా, హైడ్రోసెల్,పైల్స్, ఫిస్టులా,క్యాన్సర్ కంతులు తదితర చికిత్సలకు మత్తు వైద్యులు లేక ఇబ్బంది పడుతున్నామని, సంబంధిత అధికారులను రోగులు సంప్రదించగా,మత్తు వైద్యులు ఎప్పుడు వస్తారో మాకు తెలియదు మీకు అవసరమైతే కాకినాడలో చికిత్సలు చేయించుకోండని సంబంధిత అధికారులు/వైద్యులు చెబుతున్నారని వాపోయిన పేద- రోగులు..మత్తు వైద్యులు లేక శస్త్ర చికిత్సలు చేయించుకోలేక 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాకినాడకు వెళ్లి అప్పుచేసుకుని ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి శస్త్రచికిత్సలు చేయించుకోవలసిన పరిస్థితి నెలకొందని రోగులు ఆవేదన వ్యక్తం చేశారు.... ఆరోగ్యశ్రీ కార్డులు ఉన్నా అవి పనిచేయని వైనమని యానం మరియు పుదుచ్చేరి సంబంధింత అధికారులు ఇకనైనా స్పందించి యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో శాశ్వతముగా ఉండేలా మత్తు వైద్యుల ఖాళీలను భర్తీ చేయడం,రోగులకు వైద్య సదుపాయాలను మెరుగుపరచడం, మెరుగైన వైద్యసేవలు అందించే దిశగా మరియు ఆరోగ్యశ్రీ కార్డులు రోగులకు అందుబాటులో వచ్చేలా యానం మరియు పుదుచ్చేరి సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు-రోగులు కోరారు....

## ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రిని కలిసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, (గ్రామీణ నీటి సరఫరాతో సహా, స్త్రీ శిశు సంక్షేమం, మంత్రివర్యులు సీతక్కను మంగళవారం కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ(%Former Municipal Chairman Gaddam Indupriya%), ఇటీవల టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియామకమైన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లతో కలిసి మంత్రిని సన్మానించారు. మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం కామారెడ్డి సమస్యలను మంత్రికి విన్నవించినట్లు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మర్యాదపూర్వకంగా కలిసినట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ సందర్భంగా సీతక్కకు పుష్పగుచ్ఛం అందించారు. తనకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కోరినట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. కామారెడ్డిలో పార్టీ పరిస్థితిని సీతక్క అడిగి తెల్సుకున్నారని తెలిపారు. కామారెడ్డి అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరగా, మంత్రివర్యులు సీతక్క, సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ మున్సిపల్ చైర్మన్, గడ్డం ఇందుప్రియ, మాజీ కౌన్సిలర్లు, జూలూరి సుధాకర్, పంపరి లతా శ్రీనివాస్, పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీ కృష్ణ, పిడుగు మమతా సాయిబాబా, సలీం, తదితరులు పాల్గొన్నారు.

## హిందీ భాషా మాధుర్యాలను కాపాడాలి

హిందీ సాహిత్య మంచ్ జిల్లా ప్రతినిధి గఫూర్ శిక్షక్



**కామారెడ్డి జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** హిందీ భాష విశిష్టత ఎంతో గొప్పదని ప్రపంచ వేదికపై విశ్వభాషగావిరాజిల్లుతున్న హిందీ భాష మాధుర్యాలను తెలుసుకొని భాష అభివృద్ధికి పాటుపడాలని హిందీ సాహిత్య మంచ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రముఖ కవి, రచయిత గఫూర్ శిక్షక్ అన్నారు . మంగళవారం కర్షక్ బీఈడీ కళాశాలలో జరిగిన హిందీ సాహిత్య సమావేశంలో హిందీ భాష మహత్యాన్ని తెలిపే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఎక్కువ ప్రజలు మాట్లాడే భాషగా హిందీ భాష భారతదేశ సంస్కృతితో ముడిపడి ఉన్నదని, దేశాన్ని ఏకతా సూత్రంతో ముందుకు తీసుక వెళ్లే శక్తి అన్ని ప్రాంతాలకు సరి అయిన దిశా దశను ఏర్పాటు చేసే సామర్థ్యం హిందీ భాషకు ఉన్నదని, హిందీ భాషా సాహిత్యం ఎంతో ప్రాచీనమైనదని అనేకమంది కవులు, రచయితలు ఎన్నో రచనలను చేసి దేశ గౌరవాన్ని చాటి చెప్పారని, నేడు ప్రపంచంలోని అన్ని దేశాల్లో హిందీ భాష గౌరవించబడి ఆదరించబడుతున్నదన్నారు. ప్రపంచ దేశాలు హిందీ భాషా విశిష్టతను తెలుసుకొని హిందీ భాషను నేర్చుకుంటున్నాయని, అనేక రచనల అనువాదాలు హిందీలో జరుగుతున్నాయని, హిందీ భాష ప్రచారంలో ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్థలు తమ భాగస్వామ్యాన్ని చూపుతున్నాయన్నారు. అన్ని భాషలను సమ ఆదరణతో చూడవలసిన అవసరం ఉన్నదని ఈ సందర్భంగా హిందీ భాష సాహిత్య చరిత్రను తెలియజేశారు. హిందీ భాషా మహత్యాన్ని తెలిపే కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో హిందీ సాహిత్య మంచ్ జిల్లా ప్రతినిధులు వంశీధర్, లింగం , శ్యామ్, రవి కిరణ్, ఆదినారాయణ, సుదర్శన్ నర్సింలు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ సేవలపై సమీక్ష సమావేశం







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ హాస్పిటల్ నందు జిజిహెచ్ సూపర్డెంట్ ఫరీదా మేడం ఆధ్వర్యంలో ఆరోగ్యమిత్రాలతోని మంగళవారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి జిల్లా మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సేవ ద్వారా ప్రజలకు అందుతున్న ఆరోగ్య మిత్రుల ద్వారా ఆరా తీయడం జరిగింది. అదేవిధంగా అర్హులైన లబ్ధిదారులకు నిరంతరం సేవలు అందించే విధంగా ఆరోగ్య మిత్రులకు దిశ నిర్దేశం చేయడం జరిగిందన్నారు. సమావేశం అనంతరం జి జి హెచ్ హాస్పిటల్ సూపర్డెంట్ మరియు ఆరోగ్య మిత్ర లతో ఆరోగ్య శ్రీ సేవలు అందించే సమస్యల పైన చర్చించడం జరిగింది. అనంతరం రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించడం జరిగింది. ఈ సమావేశంలో జి జి హెచ్ హాస్పిటల్స్ సూపర్డెంట్ ఫరీదా బేగం, ఉమ్మడి జిల్లాల టీం లీడర్లు అల్లావుద్దీన్ ,యశ్వంత్, జిల్లాల వారీగా ఆరోగ్య మిత్రలు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్







**బెల్లంపల్లి జూన్ 17(అఖండ భూమి న్యూస్ ):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఈ సెట్ కౌన్సెలింగ్ లో పాల్గొని ఎమ్మెల్యే వినోద్ విద్యార్థులను ఉద్దేశించి అయన మాట్లాడారు..విద్యార్థులు చేడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ చూపి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు అనేక సమస్యలు ఉంటాయని ఏవైనా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు.అనంతరం 13 వార్డ్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణనికి భూమి పూజ చేసి లబ్ధిదారులకు పొజిషన్ పాత్రలు అందచేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చుడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. నియోజకవర్గంలో ప్రతి పేద వారికి సొంత ఇంటికల నెరవేర్చేవిధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎవరు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తామని డబ్బులు అడిగితే ఎవరికి ఇచ్చి మోసపోకూడదని ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తన దృష్టికి తీసుకు రావాలని తెలిపారు.5 కోట్ల రూపాయలతో బెల్లంపల్లి కన్నాల బస్తి నుండి మున్సిపల్ కార్యాలయం వరకు,పాత జియం ఆఫీస్ చౌరస్తా నుండి పోచమ్మ ఆలయం వరకు రోడ్డు విస్తరణ పనులకు కొబ్బరికాయ కొట్టి పనులకు ప్రారంభించడం జరిగింది. బెల్లంపల్లి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపించడానికి 5 కోట్ల రూపాయలతో రోడ్డు విస్తరణ సెంట్రల్ లైటింగ్ రోడ్డు పనులకు శంకుస్థాపన. అన్ని వర్గాల ప్రజలు సహకరించి అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే కోరారు...

## మూడు ఎకరాల్లో రైతులందరికీ ఖాతాల్లో డబ్బులు జామ..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** వేసవిలో సాగునీరు లేక పంటలు వేయలేకపోయినా రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రైతు భరోసా డబ్బులు రాకపోవడంతో నిరాశ చెందిన రైతన్న గుండెల్లో ప్రస్తుతం రేవంత్ రెడ్డి సర్కార్ మూడు ఎకరాల లోపు రైతులకు రైతు భరోసా వేయడంతో రైతు హృదయాల్లో చిగురు ఆశలు నిండుకున్నాయి.గత కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వం పై నిరాశతో ఉన్న రైతుల ముఖాల్లో ఆనందోత్సవాలు అలుముకున్నాయి. మొదటిరోజు చిన్న రైతులకు మంగళవారం రాత్రి నుండే రైతు భరోసా జమ చేశారు. రెండో రోజు15.51.89 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో సర్కారుద్యమ చేసింది. మూడు ఎకరాల లోపు మూడు ఎకరాలు లోపున్ ఉన్న రైతులందరికీ ఉదయం 10.45 నిమిషాల నుండి రైతుల ఖాతాల్లో ఎకరాకు 6000రూ. చొప్పున జమ . రేవంత్ రెడ్డి సర్కార్ జమ చేశారు. ఎకరాలతో సంబంధం లేకుండా పూర్తిస్థాయిలో రైతులందరికీ భరోసా వచ్చే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్ తెలిపారు. మొత్తానికి రాష్ట్రంలో ఉచిత విద్యుత్, ఉచిత మహిళలకు బస్సు ప్రయాణం, ఉచిత సిలిండర్లు, దీంతోపాటు ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీలలో మరో గ్యారంటీని అందించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ముందుకు వస్తున్నట్లు సమాచారం. మొత్తానికి రాష్ట్రంలో ప్రస్తుతం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ మరోసారి రాష్ట్రంలో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకునేందుకు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు క్రింది స్థాయి కార్యకర్తలను సిద్ధం చేసినట్లు సమాచారం.

## నేడు యోగాడే ఆరోగ్యమే మహాభాగ్యం




**శేరిలింగంపల్లి జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** పతంజలి ఉచిత యోగా శిక్షణ కార్యక్రమం శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ గుల్మోహర్ పార్క్ లో గొప్పగా ఘనంగా పండుగ వాతావరణం లో నిర్వహించాలని పిలుపు ఇచ్చారు. పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు,ఉదయం06గంటల నుండి 7:30 వరకు యోగా శిక్షణ కార్యక్రమం ఉంటుందని. హాజరై యోగా చేసి ఆరోగ్యం కాపాడుకోవాలని ఆహ్వానం పలుకుచున్నామన్నారు, ఇలాంటి కార్యక్రమాలకు అందరూ ఆహ్వానితులు కావాలని కార్యనిర్వాహకులు నూనె సురేందర్ గురూజీ గారెల వెంకటేష్ గురూజీ బేరి రామచంద్ర యాదవ్ బిల్డర్ వెంకటేశ్వర్లు సినీ ప్రొడ్యూసర్ రాజేందర్ ప్రసాద్ సాయినాథ్. తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ గుల్మోహర్ పార్క్ కాలనీ అధ్యక్షులు ఖాశీం, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు అందరి ఆరోగ్యం కాపాడుకోవాలని సంయుక్తంగా కోరారు, గుల్మోహర్ పార్క్ లో ప్రతిరోజు 6:00 నుండి 7:30 వరకు ఉచిత యోగా శిక్షణ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు.

## 19 న ఒలంపిక్ డే రన్ విజయవంతం చేయండి

ఒలంపిక్ రన్ కన్వీనర్

నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ, జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా ఒలంపిక్ డే రన్ 2025 కమిటీ ఆధ్వర్యంలో ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈ నెల 19 న, 39వ ఒలంపిక్ డే రన్ సందర్భంగా ఒలంపిక్ రన్ నిర్వహించబడుతుందని ఒలంపిక్ రన్ కన్వీనర్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 8.30 గంటలకి జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ కామారెడ్డి స్కూల్ నుండి ప్రారంభమై ఇందిరాగాంధీ స్టేడియం కామారెడ్డి వద్ద ముగుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు కమిటీ సభ్యులు, వ్యాయామ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు విద్యార్థినీలు, యువకులు క్రీడాకారులు, క్రీడాభిమానులు, క్రీడా పోషకులు, వాకర్స్ అసోసియేషన్ మరియు తదితర సంఘాలు అందరూ పాల్గొని ఈ ఒలింపిక్ డే రన్ విజయవంతం చేయాలని ఒలంపిక్ రన్ కన్వీనర్ నల్లవెల్లి కరుణాకర్రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## పోస్ట్ ఆఫీస్ లో ప్రమాద భీమా ఇన్సూరెన్స్ పాలసీ పైన అవగాహన సదస్సు పెట్టిన అధికారులు







**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు మంగళవారం నాడు భీంగల్ మున్సిపాలిటీ పరిధిలో సర్వ సమాజ్ భవన్ లో తపాలా శాఖ ఆధ్వర్యంలో డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం పోస్టల్ పథకాలపై అవగాహన సదస్సు ను మన భిమ్గల్ గ్రామ కమ్యూనిటీ హాల్లో సర్వ సమాజ్ అధ్యక్షులు (నీలంరవి ) అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. దీనిలో భాగంగా పోస్ట్ ఆఫీస్ లో పథకాలు(%ాదీ,=ఞ,ాూా,ఞ,్రాఖీ,వీ×ూ,ాజూూ%) మరియు గ్రామీణ తపాలా జీవిత బీమా, తపాలా జీవిత బీమాగురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం జరిగినది. పోస్ట్ ఆఫీస్ లో స్మాల్ సేవింగ్స్ అకౌంట్స్ మొదలుకొని ఇన్సురెన్సు, సుకన్య సమృద్ధి అకౌంట్, ప్రజా భవిష్య నిధి ఖాతా, ఆధార్ ద్వారా చెల్లింపులు, ప్రమాద బీమా పథకాలు అన్నీ కూడా వివరించడం జరిగింది. ఈ పాలసీ వివరాలు 18 సంవత్సరాల వయసు నుండి 65 సంవత్సరాల వరకు ఈ పాలసీ వర్తిస్తుందని పోస్ట్ ఆఫీస్ అధికారులు వెల్లడించారు ప్రజలు పోస్ట్ ఆఫీస్ లో ప్రభుత్వం మంచి అవకాశం ప్రజలకు ఇచ్చినప్పుడు దీన్ని మనం అందరం వినియోగించుకోవాలని అధికారులు ప్రజలకు ఉద్దేశించి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్వసమాజ అధ్యక్షుడు నీలం రవి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన మాటల్లో చెప్పడం జరిగింది ప్రమాద భీమా ఇప్పుడు ఉన్న పరిస్థితిలో ప్రతి ఒక్కరికి అవసరమని ఈ అవకాశాన్ని అందరు వినియోగించుకోవాలని నీలం రవి ప్రజలని కోరారు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ విల్సన్ ఉపాధ్యాయులు ఈశ్వర్ గ మెప్మా అధ్యక్షురాలు బద్రి జలజ సబ్ పోస్ట్ మాస్టర్ ప్రదీప్ మెయిల్ ఓవర్సీస్ చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలు పాల్గొనడం జరిగింది మరియు తపాల సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్యా బోధన భీంగల్

ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్






**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** భీమ్గల్ మండలంలోని పల్లి కొండ గ్రామ%శీ%లోని %ఐ్గూనూ% మరియు %ఱూా% ప్రభుత్వ పాఠశాలల్లో బడి బాట కార్యక్రమం లొ ఈరోజు ముఖ్య అతిథిగా పాల్గొన్న భీంగల్ ఎంపీడీవో సంతోష్ కుమార్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు మరియు నూతన పాఠ్యపుస్తకాలు అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా ఎంపీడీవో సంతోష్ కుమార్ మాట్లాడుతూ పల్లి కొండ %ఐ్గూనూ% ప్రాథమిక పాఠశాలలు జిల్లా మండలంలోనే ఆదర్శ పాఠశాలలని దాదాపు 350 మంది విద్యార్థులు చదువుతున్నారని,ప్రభుత్వ పాఠశాలల్లో ఇంత మంచి ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందని భీంగల్ మండలంలో కొన్ని గ్రామ ప్రజలు పల్లికొండ స్కూల్లో మా పిల్లలని చేర్పిస్తామని చెప్పడం జరిగింది ప్రతి గ్రామంలో తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని%తీట% ఎంపీడీవో కోరడం జరిగింది ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించిందని ఏకరూప దుస్తులు పాఠ్య పుస్తకాలు మధ్యాహ్న భోజనం అమలు చేస్తుందని తెలిపారు దీన్ని ప్రజలు వినియోగించుకోవాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీఎం రవీందర్ సీసీలు నరేష్ లలిత రాజేందర్ పాఠశాల హెచ్ఎం మరియు భీంగల్ ఐకెపి నరేష్ ఉపాధ్యాయులు మహిళా సంఘ సభ్యులు గ్రామ ప్రజలు పిల్లలు సైతం తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ కాలని సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు ఇందిరమ్మ కాలనీవాసుల విన్నపం



**బెల్లంపల్లి జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు విచ్చేసినటువంటి బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామికి బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందు ఉన్న ఇందిరమ్మ కాలనీలోని ప్రజలు,మహిళలు అలాగే ఎంసిపిఐ(యూ)జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ కాలనీలో నెలకొన్న సమస్యల గురించి ఎమ్మెల్యే కు తెలపడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ..దాదాపు 16,17 సంవత్సరాల క్రితం నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని,బెల్లంపల్లి పట్టణంలోనే మొదటి లేఔట్ ఇదేనని, కానీ నాటి నుండి నేటి వరకు ఈ కాలనీ అభివృద్ధికి నోచుకోలేదని,డ్రైనేజీలు, రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని,ఈ కాలనీతో పాటు ఏర్పాటైన ప్రతి ఒక్క కాలనీలో డ్రైనేజీలు కట్టారని,రోడ్లు వేశారని,కానీ ఈ ఒక్క కాలనీలోనే ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదని,డ్రైనేజీలు లేక మురికి నీరు ఇండ్ల ముందుకు వస్తుంన్నయి,రోడ్లు లేక మట్టి రోడ్లలో వాహనాలు పోలేక,ప్రజలు నడవలేక పోతున్నారని,చెత్తాచెదారంతో కాలనీ అంతా అస్తవ్యస్తంగా తయారయిందని,చినుకు పడితే చిత్తడే అన్ని బురద,వర్షపు,మురికి నీళ్లతో కాలనీ అంతా నిండిపోతుందని,ఇండ్లలోకి కూడా నీళ్లు వస్తున్నాయని,ఇళ్లలోనుండి అడుగు బయట పెట్టలేకపోతున్నారని, పారిశుద్ధ్య లోపం కూడా నెలకొందని, ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని,ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరవ చూపించి ఎమ్మెల్యే అలాగే ఎంపీ లు ప్రత్యేక నిధులను ఈ ఇందిరమ్మ కాలనీకి కేటాయించి వెంటనే ఈ కాలనీలో రోడ్లు,డ్రైనేజీల నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని,కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు...

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం




**గొలుగొండ జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం ఉద్విగ్న వాతావరణంలో సాగింది. మండల పరిషత్ అధ్యక్షురాలు మణికుమారి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ఎంపీడీవో మేరీరోజ్,తహసీల్దార్ శ్రీనివాసులు,వివిధ శాఖల అధికారులు, సర్పంచులు,ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీలు హాజరయ్యారు. ఈ సమావేశంలో కంఠారం పంచాయతీకి సంబంధించిన ఒక కీలక అంశం చర్చకు వచ్చింది. గ్రామ సర్పంచ్ బిడిజాన రాజేశ్వరి యైన నాకు తెలియకుండా మా గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం జరిగిన విషయాన్ని తీవ్రంగా ఎంపీడీఓ మేరీరోజ్,ఏపీవో సూర్యమణి లను గట్టిగా ప్రశ్నించారు.ఎంపీడీవో,ఏపీవో ఇచ్చిన సమాధానాలు సంతృప్తికరంగా లేకపోవడంతో,పలు పంచాయతీల సర్పంచులు ఏకమై అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులను పక్కనపెట్టి నిర్ణయాలు తీసుకోవడం సరికాదని వారు స్పష్టం చేశారు. అలాగే తల్లికి వందనం,హౌసింగ్ ఇళ్ల పంపిణీ,ప్రధానమంత్రి జలజీవన్ పనులు,రహదారుల మరమ్మతులు,డ్రైనేజీ సమస్యలు,ఆరోగ్య కేంద్రాల సౌకర్యాలు వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది. కొన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు సకాలంలో పూర్తికాకపోవడంపై ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ,అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మణికుమారి మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేయాలని,వారి పాత్రను విస్మరించకూడదని సూచించారు.ప్రతి నెలా సర్వసభ్య సమావేశాల ద్వారా సమస్యలను గుర్తించి,పరిష్కార మార్గాలు చూపాలని అధికారులకు ఆదేశించారు.ఎంపీడీవో మేరీరోజ్ మాట్లాడుతూ సర్పంచుల అభిప్రాయాలను గౌరవిస్తామని,తప్పులుంటే సరిదిద్దుకుంటామని, భవిష్యత్ లో పొరపాట్లు పునరువృత్తం కాకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. తహసీల్దార్ శ్రీనివాసులు మండలంలో భూముల సమస్యల పరిష్కారంపై చర్చ అవసరమని పేర్కొన్నారు.చర్చలు, వాగ్వివాదాలతో కొనసాగిన ఈ సమావేశం చివరిలో పరస్పర అవగాహనతో ముగిసింది. స్థానిక ప్రజలు ఈ సమావేశాల ద్వారా తమ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వంలో పెద్ద పీట.



**మడకశిర, జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అన్నారు. మంగళవారం మడకశిర లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 32మందికి రూ.13.46లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అందుకోసం అధునాతన పరికరాలు సమకూర్చడం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు నాయకులు పాల్గొన్నారు.

## ప్రేమ్ కుమార్ ఇక మన కళ్ళ ముందు లేరు

సున్నిపెంట లో సీనియర్ టిడిపి నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన మండల ఇన్చార్జి యుగంధర్ రెడ్డి,

**సున్నిపెంట జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** జూన్జి శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్ అకాల మరణంఎంతో బాధ కరమన ఆయన కుటుంబ సభ్యులను వారి తోటి బంధువులను వారి స్వగృహంలో ప్రగాఢ సానుభూతి తెలియ చేసిన టిడిపి, మండల ఇన్చార్జి,యుగంధర్ రెడ్డి మండల నాయకులు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి లోధైర్యాన్ని నింపారు అదేవిధంగా ఆయన మాట్లాడుతూ మీ కుటుంబానికి, టిడిపి, ఎల్లవేళలా అండగా ఉంటుందని,ప్రేమ్ కుమార్, టిడిపిపార్టీకి మరువలేని ఎన్నో సేవలు చేశాడని ఆయన చేసిన సేవలను మరువరానివని పార్టీని నిబద్ధతతో ముందుకు తీసుకువెళ్లే స్వభావం కలవాలని అలాంటి వ్యక్తి మన కళ్ళ ముందు లేకపోవడం ఎంతో బాధాకరమని కుటుంబ సభ్యులకు టిడిపి మండల నాయకులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు,,

## యోగ మన వారసత్వ సంపద...

విద్యార్థులు విద్యతో పాటు యోగాభ్యాసం చేయాలి

రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి. జి.భరత్













**కర్నూలు ప్రతినిధి జూన్ 17 (అఖండ భూమి న్యూస్):** వేల సంవత్సరాల నుండి వస్తున్న యోగా మన వారసత్వ సంపద అని చదువుతోపాటు ఆరోగ్యంగా ఉండడం కూడా ముఖ్యమని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి. జి.భరత్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కర్నూలు నగరం లోని అవుట్ డోర్ స్టేడియం లో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు, విద్యార్థులు %చీజజ% విద్యార్థులు, మహిళలు, అధికారుల భాగస్వామ్యంతో 5 వేల మంది తో నిర్వహించిన థీమాటిక్ యోగా ప్రదర్శన నిర్వహించారు.. యోగా శిక్షకులు మునిస్వామి యోగా ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించారు. యోగ కార్యక్రమం నిర్వహణ తరువాత మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ యోగా కార్యక్రమం లో పాల్గొనేందుకు దాదాపు 11 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకుని, కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని అభినందించారు. యోగా ఐదు వేల సంవత్సరాల నుండి మనకు వారసత్వంగా వస్తోందని, యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు యోగా చేయడం అలవర్చుకోవాలని తెలిపారు..ప్రజలకు యోగా పట్ల అవగాహన కల్పించి, ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో మే 21 నుండి జూన్ 21 వరకు నెల రోజుల పాటు యోగా కార్యక్రమాలు నిర్వహించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారన్నారు. ఈనెల 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దేశ ప్రధానమంత్రి ముఖ్యమంత్రి విశాఖపట్నం సముద్రతీరంలో ఐదు లక్షల మందితో నిర్వహించనున్న యోగా కార్యక్రమంలో పాల్గొంటున్నారని, ఈ యోగా కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు లో స్థానం సంపాదించేలాగా ఉంటుందని మంత్రి తెలిపారు. కర్నూలు అవుట్డోర్ స్టేడియం అభివృద్ధికి, అవసరమైన చర్యలు చేపడుతున్నామని, అందులో భాగంగా వాకింగ్ ట్రాక్ తదితర సదుపాయాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు... గ్రీన్ కో ద్వారా సీ ఎస్ ఆర్ నిధులు రూ.4 కోట్లతో టిడ్ కో గృహ సముదాయాల దగ్గర అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియం ను నిర్మించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో కర్నూలు జిల్లా అగ్రగామిగా ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర , స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టారని, అవి విజయవంతం అయ్యాయని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఒక నెల రోజుల పాటు" యోగాంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరిస్తున్నారని తెలియజేశారు. జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా కార్యక్రమం కూడా విజయవంతం చేయాలని, అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్రంలోనే జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో 10 లక్షల 96 వేల మంది కర్నూలు జిల్లా నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని , ఇది రాష్ట్రంలోనే అత్యధిక నమోదు అని తెలిపారు. కర్నూలు జిల్లా వాసులు ప్రతి కార్యక్రమంలోనూ ముందుండి విజయవంతం చేయాలన్న తపన తో సహకరిస్తున్నారని, ఇందువల్ల ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో కర్నూలు జిల్లా మొదటి ఐదు స్థానాల్లో ఉంటోందని తెలిపారు. ఈనెల 21వ తేదీ న విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్నారని, 5 లక్షల మందితో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. కర్నూలు జిల్లాలో జూన్ 21 న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ 2 లక్షల 40 వేల సింహ భాగం రిజిస్ట్రేషన్లు కర్నూలు మున్సిపల్ శాఖ ద్వారా నమోదు కావడం గర్వంగా ఉందని తెలిపారు. పారిశుధ్య కార్మికుల చే యోగా నిర్వహణ అందరి సహకారంతో విజయవంతం చేశామని తెలిపారు.. ఈ యోగ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, సీఈవో సెట్కూర్ వేణుగోపాల్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి , ఎన్ సి సి కల్నల్ ప్రసాద్, డిస్ డి ఓ భూపతి రావు, కార్పొరేటర్ పరమేష్, ఆయుష్ డాక్టర్ ప్రసాద్ , మునిస్వామి , జిల్లా యోగా సంఘం కార్యదర్శి అవినాష్, జిల్లా అధికారులు మున్సిపల్ శాఖ సిబ్బంది మెప్మా సిబ్బంది ఎన్సిసి విద్యార్థులు, సాధారణ ప్రజలు యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు..

## మార్పులతో నగర రూపురేఖలు మార్చాలి

నగరపాలక అధికారులతో మంత్రి టీజీ భరత్

ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాలపై సమీక్ష

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి

బ్యానర్లు, పోస్టర్లు అతికించడం మానుకోకపోతే కేసులు





**కర్నూలు కార్పొరేషన్ జూన్ 17 (అఖండ భూమి) :** నగర రూపురేఖలు మార్చేందుకు అవసరమైన మార్పులు చేపట్టి, కర్నూలును రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్, నగరపాలక అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలతో సమీక్ష నిర్వహించారు. ముందుగా గుత్తేదారులతో మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, లెస్‌లకు 5% కంటే ఎక్కువ పోవద్దని సూచించారు. 5% కంటే ఎక్కువ లెస్‌లకు టెండర్ వేసిన పనులపై, క్వాలిటీ కంట్రోల్ బోర్డు ద్వారా నాణ్యత ప్రమాణాలు తనిఖీలు చేశాకే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అదే విధంగా పనులు దక్కించుకుని ప్రారంభించకుండా జాప్యం చేస్తే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని మంత్రి హెచ్చరించారు. అనంతరం పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో, ప్లానింగ్ కార్యదర్శులతో మాట్లాడారు. నగరాన్ని సుందరంగా, అందంగా ఉండాలంటే పట్టణ ప్రణాళిక సిబ్బంది పర్యవేక్షణ చాలా కీలకమైనదన్నారు. ఆక్రమణలు ఉపేక్షించొద్దని, దీనిపై పైస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వెండర్స్ జోన్లను త్వరితగతిన ఏర్పాటు చేయాలని, బహిరంగ ప్రదేశాల రహదారులపై తోపుడు బండ్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో వీధి వ్యాపారులు ఎంతమంది ఉన్నారో, అనుమతులు ఎంత మంది తీసుకున్నారో వంటి వివరాలను వారంలోగా తనకు అందజేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఎక్కువ ఉన్న ప్రదేశాల్లో రహదారుల ఆక్రమణలపై చర్యలు తీసుకునేందుకు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆలస్యం చేయొద్దని స్పష్టం చేశారు. రహదారులపై, కూడళ్లపై బ్యానర్లు, పోస్టర్లు అతికించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత వ్యక్తులు జరిమానాతో వినకపోతే, కేసులు నమోదు చేసేందుకు వెనకాడొద్దని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించే ఆక్రమణలు తక్షణమే తొలగించాలని, ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు అన్వేషించి వెండర్ జోన్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాంతాలు సుందరంగా తీర్చిదిద్దేందుకు, క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది ప్రణాళిక రూపొందించాలని, అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, కార్పొరేటర్ పరమేష్, డిఈఈలు, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559